


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 292, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## 2 లక్షల రేషన్ కార్డుల రద్దుకు సిద్ధం


**- అధికారుల రహస్య ఆడిట్, సబ్సిడీ రికవరీ!**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అనర్హులకు 1.40 లక్షల రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ఇటీవలె కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభానియా పార్లమెంటుకు చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ కూడా అనర్హులు కలిగి ఉన్న రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియను ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ విజిలెన్స్ విభాగం,

2లో..

# పొత్తుకు నో



**- పొత్తుతో ప్రమాదమే.. ప్రయోజనం లేదు**
**- ఒంటరి పోరుకు సిద్ధమవుతున్న కమలం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీజేపీ ఇక ఒంటరిపోరుకే సిద్ధమవుతుంది.

ఎటువంటి పొత్తులకు సిద్ధపడకూడదని నిర్ణయించినట్లు కనపడుతుంది. రానున్న కాలంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్న ప్రచారాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బహిరంగంగానే ఖండించారు. ఆ పొత్తు వల్ల ప్రమాదమే కాని ప్రయోజనం లేదని తెలంగాణ బీజేపీ నేతలు ఫిక్స్ అయినట్లుంది. మొన్నటి మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రావాలని ఆహ్వానించిన నేతలు తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారు.

### ఆంధ్ర పార్టీలుగా

తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని ప్రకటించారు. దీని వెనకకూడా అదే కారణమని అంటున్నారు. టీడీపీ, జనసేనలకు ఆంధ్రాపార్టీలుగా ముద్ర పడింది.

ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీలు పొత్తులో ఉన్నాయి. అయితే తెలంగాణకు వచ్చే సరికి ఆ పొత్తు పనిచేయదు. కూటమి వికటిస్తుంది. సెంటిమెంట్ అంటుకుంటే అసలుకే మోసం వస్తుంది. అందుకే ఏఎన్నికల్లోనూ టీడీపీ, జనసేనలతో నేరుగా పొత్తు పెట్టుకోకూడదని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఇదే అభిప్రాయం కేంద్ర నాయకత్వంలోనూ ఉంది.

### ఒంటరిగానే ఎదగాలని

తెలంగాణలో బీజేపీ ఒంటరిగా ఎదుగుతుంది. ఇప్పటికే గతం కంటే బలంగా తయారయింది. అలాంటి సమయంలో అనవసరపు పొత్తులకు వెళ్లి పార్టీని ప్రజల్లో పలుచన చేయకూడదని భావిస్తున్నారు.

ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకూ ఇదే సూత్రాన్ని పాటించాలని రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి తెలియజెప్పిందని, అందుకు హైకమాండ్ కూడా అంగీకరించిందంటున్నారు. మరొకవైపు టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు తమకు టర్న్ అయ్యే అవకాశం కూడా లేదని, పొత్తు పెట్టుకుంటే ఆ ఓట్లు పడకపోగా, పడే ఓట్లు కూడా రావన్నది పార్టీ నేతల అంచనాగా ఉంది.

**అసోం, కేరళ, పుదుచ్చేరిలో**

## పోటెత్తిన ఓటర్లు

**- భారీగా పోలింగ్ నమోదు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేరళ, అస్సాం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీకి ఒకే దశలో జరిగిన పోలింగ్ లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. దీంతో ఈ మూడు చోట్ల కూడా భారీ పోలింగ్ శాతాలు నమోదయ్యాయి. గురువారం సాయంత్రం 5 గంటల తర్వాత ఈ మూడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతాల్ని ఈసీ ప్రకటించింది. ఇందులో పుదుచ్చేరి భారీ పోలింగ్ శాతం నమోదు చేసుకోగా అస్సాం, కేరళలోనూ పలు రికార్డులు నమోదయ్యాయి. పుదుచ్చేరిలో అత్యధికంగా 86.92 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆ తర్వాత అస్సాంలో 84.42 శాతం పోలింగ్ ,

2లో..

# భూ రికార్డులు ఇక తారుమారు చేయలేరు

**- 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

- 2027 మార్చ్ నాటికి 1.12 కోట్ల కొత్త పాసుపుస్తకాల పంపిణి లక్ష్యం
- భూ రికార్డుల భద్రతకు బ్లాక్ చైన్ టెక్నాలజీ, రికార్డు లాకింగ్ సిస్టమ్
- ఆటో మ్యుటేషన్ తర్వాత పాసుబుక్ ను నేరుగా లబ్ధిదారుని ఇంటికి




అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలికే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, 2027 మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1.12 కోట్ల పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో గురువారం జరిగిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కొత్త పాస్‌పుస్తకాలను అందజేసి, వారి సమక్షంలోనే భూ వివరాలను అధికారులతో చదివి వినిపించారు. అవినీతికి ఆస్కారం లేకుండా, ఆటో మ్యుటేషన్ తర్వాత పాస్‌బుక్‌ను నేరుగా యజమాని ఇంటికే పంపాలని అధికారులను ఆదేశించారు.

**- భూ రికార్డులకు పటిష్ఠ భద్రత**

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది ప్రజల భద్రత, జీవనాధారమని అన్నారు. భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు 'రీ సర్వే 2.0' చేపట్టామని, 2027 మార్చి నాటికి రాష్ట్రంలోని 16,816 గ్రామాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. కొత్త పాస్‌పుస్తకాలకు కరెన్సీకి వాడే టెక్నాలజీనే వినియోగిస్తున్నామని,

2లో..

# జీవన్ రెడ్డితో కేటీఆర్ భేటీ

**- కేసీఆర్,జీవన్‌రెడ్డి బంధం ఈనాటిది కాదు**
**- పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామన్న కేటీఆర్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆ పార్టీ వర్కిగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు జీవన్ రెడ్డిని తమ సహచరులందరితో కలిసి సాదరంగా ఆహ్వానించేందుకు వచ్చాం అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. '2014 ఎన్నికలకు ముందే కేసీఆర్ జీవన్ రెడ్డిని ఆహ్వానించారు. కానీ నిబద్ధత గల నాయకుడిగా ఆయన కాంగ్రెస్‌తోనే కొనసాగారు. కేసీఆర్, జీవన్ రెడ్డి బంధం ఈనాటిది కాదు. 2 జూన్ 2014లో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక మొట్టమొదటి సారి జగిత్యాలకు వచ్చారు. ఆ రోజు బోర్నపల్లి బ్రిడ్జి గురించి జీవన్ రెడ్డి కేసీఆర్‌ను అడిగారు. ఆయన అడిగిందే తడవుగా కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి సాంక్షన్ ఇచ్చారు'అని కేటీఆర్ గుర్తు చేశారు.

**- నిఖార్సైన నేతలను కాంగ్రెస్ అవమానిస్తోంది**

కరీనంగర్‌లో షుగర్ ఫ్యాక్టరీపై జీవన్ రెడ్డి ఫైట్ చేశారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. ఆ క్రమంలోనే కేసీఆర్ మహారాష్ట్ర తరహా కో ఆపరేటివ్ సొసైటీ పద్ధతిలో పెడదామన్నారు అని మండిపడ్డారు. పార్టీ బలోపేతానికి జీవన్ రెడ్డి చేరిక బాగుంటుందని జగిత్యాల నాయకత్వం కూడా మద్దతు తెలిపింది అని చెప్పుకొచ్చారు.నిఖార్సైన జీవన్ రెడ్డి వంటి నేతలను కాంగ్రెస్ అవమానపరుస్తోంది. నేను భట్టి ఇంటికి పెళ్లికి పోయినప్పుడు కూడా వంద మంది రాబోయేది మీ ప్రభుత్వమే అని అన్నారు.కేసీఆర్‌ను కూడా కలిసి తన నిర్ణయం ప్రకటిస్తామన్నారు జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత స్థానం ఉంటుంది'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

**- బాసరలో సీఎం రేవంత్ రెడ్డి భాష అసహ్యంగా ఉంది**

2లో..

**చేయాల్సింది పాదయాత్ర కాదు..**

## ఆత్మవిమర్శన యాత్ర

**- జగన్ పై షర్మల ఫైర్**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తన సోదరుడు జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చారిత్రాత్మక పాదయాత్ర చేపట్టి నేటికి 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, జగన్ విధానాలను, వైఎస్సార్ ఆశయాలను పోలుస్తూ షర్మిల సూటి ప్రశ్నలతో విరుచుకుపడ్డారు. తండ్రి పేరును పార్టీలో పెట్టుకుని, ఆయన ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకంగా జగన్ పనిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

2లో..

# రైతులకు తీపి కబురు

**- సాదాబైనామా పరిష్కారానికి మార్గదర్శకాలు - సీసీఎల్‌ఏ ఉత్తర్వులు జారీ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సాదాబైనామాల (అంటే తెల్ల కాగితాలపై రాసుకున్న భూమి క్రయవిక్రయ ఒప్పందాల) వల్ల రైతులు అనేక చట్టపరమైన, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ పత్రాలకు సరైన రిజిస్ట్రేషన్ లేకపోవడం వల్ల భూమిపై రైతులకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు లేకుండాపోయాయి. దీనివల్ల భూభారతి పోర్టల్‌లో భూమి వివరాలు నమోదు కాక రైతుబంధు, రైతుబీమా వంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదు. అంతేకాకుండా బ్యాంకు నుంచి పంట రుణాలు పొందటం కూడా రైతులకు సాధ్యపడటం లేదు. భూముల ధరలు పెరగడంతో పాత యజమానులు, వారి వారసులు వివాదాలకు దిగడం వల్ల రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. భూమి రికార్డులు స్పష్టంగా లేకపోవడంతో క్రయవిక్రయాలు చేయడం కూడా రైతులకు కష్టతరంగా మారింది.

ఈ నేపథ్యంలో సాదాబైనామా సమస్యల పరిష్కారం విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా 2020 అక్టోబరు 12 నుంచి నవంబరు 10వ తేదీ వరకు స్వీకరించిన సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

2లో..

**డిజిటల్ పేమెంట్స్**

# గంట సేపు ఆగాల్సిందే

**- మోసాల కట్టడికి ఆర్బీఐ ప్రతిపాదన**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక ప్రతిపాదనలు చేసింది. రూ.10,000కు పైబడిన ఆన్‌లైన్ లావాదేవీలను ఒక గంట పాటు హోల్డ్ లో ఉంచే (నిలిపివేత) విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ మేరకు గురువారం ఒక చర్చా పత్రాన్ని విడుదల చేసి, ప్రజల నుంచి అభిప్రాయాలను కోరింది. ఈ ప్రతిపాదన ప్రకారం, ఒక ఖాతా నుంచి మరో ఖాతాకు రూ.10,000 కంటే ఎక్కువ మొత్తంలో డబ్బు పంపితే, ఆ లావాదేవీ వెంటనే పూర్తికాదు. బదులుగా, పంపిన వారి వద్ద గంట పాటు నిలిచిపోతుంది. ఈ సమయంలో, డబ్బు పంపిన వ్యక్తికి తన లావాదేవీని రద్దు చేసుకునే అవకాశం ఉంటుంది. లావాదేవీ అనుమానాస్పదంగా అనిపిస్తే, బ్యాంకు మరోసారి నిర్ధారణ కోరుతుంది. వ్యాపార చెల్లింపులు, ఈ-మాండేట్లు, నాచ్ లావాదేవీలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు.

2025 నాటికి దేశంలో డిజిటల్ మోసాల విలువ రూ.22,930 కోట్లకు చేరడంతో ఆర్బీఐ ఈ చర్యలకు ఉపక్రమించింది. మొత్తం మోసాల విలువలో సుమారు 98.5 శాతం.. రూ.10,000కు పైబడిన లావాదేవీల ద్వారానే జరుగుతున్నాయని ఆర్బీఐ నివేదిక స్పష్టం చేసింది. సోషల్ ఇంజినీరింగ్ ద్వారా బాధితులపై ఒత్తిడి తెచ్చి మోసగాళ్లు డబ్బు బదిలీ చేయిస్తున్నారని, ఈ గంట సమయం ఆలస్యం వల్ల బాధితులకు ఆలోచించుకునే అవకాశం దొరుకుతుందని ఆర్బీఐ పేర్కొంది. ఇదే చర్చా పత్రంలో ఆర్బీఐ మరికొన్ని ప్రతిపాదనలను కూడా చేర్చింది. 70 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు రూ.50,000కు మించి చేసే లావాదేవీలకు వారు నామినేట్ చేసిన 'విశ్వసనీయ వ్యక్తి' ఆమోదం తప్పనిసరి చేయాలని సూచించింది. ఖాతాల్లోకి వచ్చే పెద్ద మొత్తాల జమలపై సమీక్ష, అలాగే అన్ని డిజిటల్ చెల్లింపులను ఒకేసారి నిలిపివేసే 'కిల్ స్విచ్' వంటివి ఇతర ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ ప్రతిపాదనలపై మే 8వ తేదీలోగా అభిప్రాయాలు తెలియజేయాలని వాటాదారులను ఆర్బీఐ కోరింది. వచ్చిన స్పందనల ఆధారంగా మార్గదర్శకాలను జారీ చేయనుంది.

# నిప్పుల కొలిమిగా తెలంగాణ

**- మరో 3 డిగ్రీలు పెరగనున్న ఉష్ణోగ్రతలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 దాటిందంటే చాలు భానుడి భగభగలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇక ఉదయం 10 తర్వాత రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. హైదరాబాద్ నగరంతో పాటు చాలా పట్టణాల్లో ఇదే పరిస్థితి. ఇక తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల కింద సేదతీరుతున్నారు. కాగా, రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం

2లో..

## జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ అసహనం

**- బీజేపీ, బీఆర్ఎస్ భవిష్యత్తులో కలిసిపోతాయని జోస్యం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు.

2లో..

ప్రజాప్రశ్న



# 2 లక్షల రేషన్ కార్డుల రద్దుకు సిద్ధం

గుట్టు చప్పుడు కాకుండా రేషన్ కార్డులకు సంబంధించి రహస్య ఆడిట్ నిర్వహించగా అందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్‌లోనే ఏకంగా 2 లక్షల మంది అనర్హులు రేషన్ కార్డులు కలిగి ఉన్నారని తేలింది.పాన్ కార్డు, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) నంబర్లను రేషన్ కార్డు డేటాతో విజిలెన్స్ అధికారులు లింక్ చేయగా కీలక విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే దాదాపు 2 లక్షల మంది ఆదాయపు పన్ను (ఇన్‌కం ట్యాక్స్) చెల్లించే వారు రేషన్ కార్డులను పొందినట్లు వెల్లడైంది. దీనికి సంబంధించి ఇప్పటికే 80 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఐటీ పన్ను చెల్లించేవారు, ప్రభుత్వ ఉద్యోగుల రేషన్ కార్డులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్‌తో విజిలెన్స్ అధికారులు గుర్తించడం గమనార్హం.మరోవైపు అనర్హులుగా తేలిన వారి రేషన్ కార్డులను రద్దు చేయడంపై ఇప్పుడు అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కేవలం రేషన్ కార్డులను రద్దు చేయడం మాత్రమే కాకుండా వారు పొందిన సబ్సిడీని కూడా తిరిగి వసూలు చేసేలా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు కూడా రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు రేషన్ కార్డులు పొందిన అనర్హుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా రేషన్ కార్డులను జారీ చేసింది.దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 15 లక్షల కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవలె గణాంకాలు విడుదల చేసింది. ప్రస్తుతం తెలంగాణలో 17,348 రేషన్ దుకాణాలు ఉండగా వాటి నుంచి నెలకు 1.05 కోట్ల రేషన్ కార్డు దారులకు సరుకులు తీసుకుంటున్నట్లు కేంద్రం తెలిపింది. వీటిలో 99,36,073 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు కాగా మరో 5,66,660 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉన్నాయని పేర్కొంది. 5146 అన్నపూర్ణ కార్డులు కూడా ఉన్నట్లు కేంద్రం స్పష్టం చేసింది.

# అసోం, కేరళ, పుదుచ్చేరిలో పోటెత్తిన ఓటర్లు

కేరళలో 75.01 శాతం పోలింగ్ నమోదైంది. అస్సాంలోని మొత్తం 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల సమయానికి సుమారు 84.42 శాతం ఓటింగ్ నమోదైందని ఈసీ తెలిపింది. ఇది 2021 ఎన్నికల్లో నమోదైన 82.04 శాతం పోలింగ్‌ను దాటేసింది. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు సాగినట్లు తెలుస్తోంది.అలాగే కేరళలోని మొత్తం 140 అసెంబ్లీ స్థానాలకు ఇవాళ జరిగిన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఆ తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి కేరళలో 75.01 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 74.06 శాతం పోలింగ్ కంటే స్వల్పంగా ఎక్కువ. మరోవైపు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా 30 అసెంబ్లీ నియోజకవర్గాలకు సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. గడువుకు ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లను క్యూలలో వేచి ఉండి, తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుమతించారు. ఇక్కడ ప్రాథమిక అంచనాల ప్రకారం పోలింగ్ శాతం 86 శాతానికి పైగా నమోదైంది.

# భూ రికార్డులు ఇక తారుమారు చేయలేరు

దీనివల్ల భవిష్యత్తులో ఎవరూ రికార్డులను తారుమారు చేయలేరని భరోసా ఇచ్చారు. "రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. భూ యజమానులు తమ ఆధార్, ఈ–కేవైసీ ద్వారా భూ రికార్డులను లాక్ చేసుకునేందుకు 'రికార్డుల లాకర్ సిస్టమ్'ను అందుబాటులోకి తెచ్చాం. ఇది ప్రజల ఆస్తులకు రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల భూములకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే వివాదాస్పద ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

### - 22ఏ జాబితా ప్రక్షాళన, కీలక నిర్ణయాలు

భూ యజమానులకు మేలు చేసే పలు కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. 2016కు ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్‌లో పట్టా పొందిన సుమారు 75 లక్షల పేద కుటుంబాలకు రిజిస్ట్రేషన్ సౌలభ్యం కల్పిస్తున్నామని, దీనివల్ల వారు తమ ఆస్తులను అమ్ముకునేందుకు, గిఫ్ట్‌గా ఇచ్చేందుకు వీలవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 14 లక్షల ఎకరాల పట్టా భూములను అక్రమంగా 22ఏలో చేర్చిందని, ఆ జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నామని అన్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి 22ఏపై కలెక్టర్ అధికారాలను జేసీ, ఆర్డీవోలకు బదలాయిస్తున్నట్లు ప్రకటించారు. వెబ్‌ల్యాండ్ తప్పులను సుమోటోగా సరిదిద్దే అధికారాన్ని ఆర్డీవోలు, తహసీల్దార్లకు ఇస్తామని చెప్పారు.

### - ఆటో-మ్యూటేషన్‌తో ఇంటికే పాస్‌బుక్

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సంస్కరణలు తెస్తున్నామని సీఎం తెలిపారు. "జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9 లక్షల భూ లావాదేవీలకు ఆటో–మ్యూటేషన్ పూర్తి చేశాం. అమ్మకాలు, బహుమతులు, విభజన పత్రాల్లో 100 శాతం ఆటో–మ్యూటేషన్ తీసుకొచ్చాం. ఇకపై పాస్‌బుక్ కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఆస్తి రిజిస్ట్రేషన్ కాగానే, ప్రింట్ చేసిన పాస్‌బుక్‌ను నేరుగా యజమాని ఇంటికి పంపాలి" అని అధికారులను ఆదేశించారు. వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా సులభతరం చేశామని, స్లాట్ బుకింగ్ విధానంతో గంటల తరబడి నిరీక్షించే అవసరం లేకుండా చేశామని పేర్కొన్నారు.

### - కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తి ప్రజలకు ఆదర్శం కాదు

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "గత ప్రభుత్వంలో ప్రజల భూములపై కన్నేసి కబ్జాలు చేశారు. రికార్డులు తారుమారు చేసి ప్రతీ గ్రామంలో భూ వివాదాలు సృష్టించారు. అధికారం ఉందని పట్టాదారు పాస్‌పుస్తకాలపై, సరిహద్దు రాళ్లపై కూడా తమ బొమ్మలు వేసుకుని వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా వారి పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తి ప్రజలకు ఆదర్శం కాదు" అని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, కక్షలకు దూరంగా గౌరవంగా బతకాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డితో కేటీఆర్ భేటీ

మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాలం నెట్టుకొచ్చే ప్రభుత్వం ఇది అంటూ ధ్వజమెత్తారు. మూడు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారని.. 70 లక్షల కోట్లు రైతులకు బకాయి పడ్డారు అని చెప్పుకొచ్చారు. బాసరలో ముఖ్యమంత్రి భాష అసహ్యంగా ఉంది'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### - కేసీఆర్ పాలనే నయం: జీవన్ రెడ్డి

మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పాలన కన్నా కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ పాలన తిరోగమనంలో నడుస్తుందంటూ ధ్వజమెత్తారు.నష్టపోయిన ప్రతి రైతును గత ప్రభుత్వం ఆదుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను ఏనాడు పట్టించుకోలేదంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు కేసీఆర్ 10 సంవత్సరాల పాలన తర్వాత బెటర్ పాలన కావాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌కు ప్రచార ఆర్భాటాలు తప్ప, ప్రజాహితంగా కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా అమలు చేయలేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. దీని ద్వారానే ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని మాజీమంత్రి జీవన్ రెడ్డి వెల్లడించారు.

### - కేసీఆర్‌తోనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైంది

రాష్ట్రస్థాయిలో పోల్చుకుంటే ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సాకారమైందని చెప్పుకొచ్చారు.రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలనుకుంటున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. దీనికి కార్యరూపం ఏవిధంగా ఉండాలనేది కేటీఆర్ నిర్ణయిస్తారని దానికి అనుగుణంగా ముందుకెళతానని మాజీమంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

# జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ అసహనం

ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు.
భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

## చేయాల్సింది పాదయాత్ర కాదు..

# ఆత్మవిమర్శన యాత్ర

" ఏప్రిల్ 9! సరిగ్గా 23 సంవత్సరాల క్రితం మన తండ్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు, అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర అనే మహాయజ్ఞం మొదలుపెట్టారు. పేదల బాగు కోసం, బడుగుల మంచి కోసం, సకల జనుల సంక్షేమ మహాయాగానికి నాడు ఆయన శ్రీకారం చుట్టారు. ఆయన ఈ పాదయాత్ర ఒక కాంగ్రెస్ సైనికునిగా, నాయకునిగా, పీసీసీ అధ్యక్షునిగా ప్రారంభించారు. ఆ తర్వాత అయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.మరి అటువంటి తండ్రికి కుమారునిగా, పార్టీ పేరులో ఆయన పేరును పొందుపర్చి మీరు నేడు చేస్తున్నది ఏమిటి? ఆజన్మాంతం పేదలు, దళితులు, మైనారిటీలు, మహిళలు, రైతులు, ఎస్టీలు, వీరి కోసం తపించి, తన పాలనలో వీరికోసం ఎన్నో పథకాలను రచించిన ఆయన ఎక్కడ, నేడు ఫాసిస్టు శక్తులకు తలవంచి వాళ్ళ క్యాపిటలిస్టు పోకడలకు దాసోహం అయిన మీరెక్కడ?లౌకికవాదాన్ని తన ఊపిరిలో నింపుకుని, అన్ని వర్గాలవారిని సమానంగా ఆదరించి, ప్రజల ఐక్యత కోసం పాటుపడింది వైఎస్సార్, మరి అయన తనయునిగా మీరు నేడు చేస్తున్నది ఏమిటి? మతోన్మాద బీజేపీ దగ్గర కేసులకు, రాజకీయ భవిత కోసం భయపడి మోకరిల్లడం. ఇది ఎంత వరకు ధర్మం? బీజేపీ ప్రతి చర్యలో దళిత, మైనారిటీ వ్యతిరేక పోకడలు ఉన్నాయ్. వక్ఫ్ చట్టం అయితేనేమి, దళిత క్రిస్టియన్ రిజర్వేషన్లు ఐతేనేమి, ఎఫ్ సీఆర్ఏ చట్టం అయితేనేమి, బుల్ డోజర్ రాజకేయాలితేనేమి. వీటన్నిటికి గల్లీలో మౌనం వహించి, ఢిల్లీలో బేషరతు మద్దత్తు ప్రకటించిన మీరా ఆయనకు నివాళి అర్పించేది ఇవాళ? ఆయనబతికుంటే ఇవి హర్షించేవారా? ఇది ఆయన ఆదర్శాలకు, అభిమతాలు పూర్తి వ్యతిరేకం కదా? ఇక మీ ఐదేళ్ల పాలనలో సభ్యసమాజం సిగ్గుపడేలా దళితుల మీద, మహిళల మీద జరిగిన దాడులు, చివరికి మైనార్టీల మీద కూడా జరిగిన అక్రమాలు, ఇవన్నీ రాజశేఖర రెడ్డిగారి ఆత్మ క్షోభించే పనులు కాదంటారా? అణువణువునా రాజశేఖర రెడ్డిగారి పాలనకు, ఆలోచనలకూ భిన్న ధ్రువంగా ఉంటూ మీరు ఇవాళ అయన పాదయాత్రను తల్చుకుని నివాళులు అర్పించడం హాస్యాస్పదంగా ఉంది. మొన్న ప్రకటించినట్టు మీరు చేయాల్సింది పాదయాత్ర కాదు, ఆత్మవిమర్శన యాత్ర" అంటూ షర్మిల పేర్కొన్నారు.

# రైతులకు తీపి కబురు

ఈ మేరకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ తాజాగా అందుకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఇటీవల అఫిడవిట్ నిబంధన సవరించిన నేపథ్యంలో వీలైనంత త్వరగా సాదా బైనామా భూముల క్రమబద్ధీకరణను పూర్తి చేయాలని సర్కార్ ఆదేశించింది. భూమి కొనుగోలుదారు మాత్రమే ఆధారాలతో కూడిన అఫిడవిట్ జత చేయాల్సి ఉంటుందని మార్గదర్శకాల్లో పేర్కొంది. ఆర్డీవో ఆధారాలు పరిశీలించి క్రమబద్ధీకరణకు సిఫార్సు చేస్తారని 30 రోజుల్లోగా భూ యజమాని పేరును భూ భారతిలో నమోదు చేసి అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే క్రమబద్ధీకరణ ప్రక్రియను నిలిపివేసి పరిశీలన చేస్తారన్నారు. సాదా బైనామాకు సంబంధించి అక్రమమని తేలితే క్రిమినల్ కేసు నమోదుకు సిఫార్సు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారాన్నంతటిని ఆయా జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షించాలని సీసీఎల్ఏ కమిషనర్ తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల్లో సూచించారు.

### - ఎఫ్‌టీఎస్ సిబ్బంది సంఖ్య కుదింపు

ఇక భూభారతి రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఎమ్మార్వో సంయుక్త సబ్ రిజిస్ట్రార్‌కు సహాయకారిగా ఉండేందుకు నియమించిన ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సంఖ్యను కుదిస్తూ రెవెన్యూశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 636 మంది ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ పనిచేస్తున్నారు. 2020 నుంచి ఇప్పటి వరకు వారి పనిభారాన్ని మండలాల వారీగా పరిశీలించిన భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఎఫ్‌టీఎస్ సంఖ్యను కుదించాలని తాజాగా నిర్ణయించారు. జిల్లా సమన్వయకర్తలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 332 మంది ఎఫ్‌టీఎస్‌లు ఉంటే చాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు వారి సంఖ్యను కుదిస్తూ రెవెన్యూశాఖ తాజాగా నిర్ణయం తీసుకుంది. మార్చి నెలాఖరుతో ముగిసిన ఎఫ్‌టీఎస్ విధుల గడువును ఈ మేరకు 2027 మార్చి 31 వరకు పొడిగించింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లను సీసీఎల్ఏ కమిషనర్ ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నిప్పుల కొలిమిగా తెలంగాణ

అధికారులు హెచ్చరించారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. రేపట్నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా, బుధవారం (ఏప్రిల్ 8) రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణశాఖ తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని చెప్పింది. గతేడాదితో పోలిస్తే అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది. బుధవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 41.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5 డిగ్రీల సెల్సియస్, నల్లగొండ జిల్లా నేరడుగొమ్మలో 41.5 డిగ్రీల సెల్సియస్, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4 డిగ్రీల సెల్సియస్, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2 డిగ్రీల సెల్సియస్, వరంగల్ జిల్లా సంగెంలో 41.2 డిగ్రీల సెల్సియస్, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు.

### - ఈ జాగ్రత్తలు తీసుకోండి..

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండలో శరీరం నుంచి చెమట రూపంలో నీరు, లవణాలు బయటకు పోతాయని కాబట్టి దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగుతూ ఉండాలని చెబుతున్నారు. మంచినీటితో పాటు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటివి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ అందుతాయని అంటున్నారు. చక్కెర శాతం ఎక్కువగా ఉండే శీతల పానీయాలు, కెఫిన్ అధికంగా ఉండే కాఫీ, టీలకు దూరంగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అత్యధికంగా ఉంటుందని అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో బయటకు వెళ్లకపోవడమే మంచిదని అంటున్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలని తలకు ఎండ తగలకుండా గొడుగు, టోపీ వంటివి ధరించాలి అంటున్నారు. కళ్లకు రక్షణగా సన్ గ్లాసెస్ వాడటం మంచిదని చెబుతున్నారు. వేసవిలో తేలికపాటి ఆహారం తీసుకోవాలని వృద్ధులు, చిన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో జెసి అంజనా సిన్హా



**కారంపూడి,** పల్నాడు జిల్లా కారంపూడి లో పలు కార్యక్రమాల్లో పల్నాడు జిల్లా జెసి (జాయింట్ కలెక్టర్) అంజనా సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన దివ్యాంగులకు స్కూటీస్ కొరకు అప్లికేషన్ వెరిఫికేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మంచినీటి ట్యాంకు కొరకు ఎన్ఎస్పి ల్యాండ్ పరిశీలించారు. చింతపల్లిలో రీసర్వే కార్యక్రమం లో పాల్గొన్నారు. స్థానిక బ్రహ్మనాయుడు పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ట్రైనింగ్ క్లాస్ ల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎంపీడీవో మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ టెర్రర్ కేసు

### – మరో ఆరుగురు నిందితులు పోలీసుల కస్టడీకి

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ టెర్రర్ లింక్స్ కేసులో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో అరెస్టయిన మరో ఆరుగురు నిందితులను కొత్తపేట పోలీసులు నేటి నుంచి ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వీరిని మధ్యాహ్నం విజయవాడకు తరలించనున్నారు.ఈ నెల 13వ తేదీ వరకు వీరిని విచారించేందుకు విజయవాడ సీజేఎం కోర్టు పోలీసులకు అనుమతి మంజూరు చేసింది. అంతకుముందు పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించిన ఐదుగురు నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా తాజా విచారణకు రంగం సిద్ధమైంది. వారి స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ ఆరుగురి నుంచి కీలక సమాచారం రాబట్టాలని పోలీసులు భావిస్తున్నారు.ప్రస్తుతం కస్టడీలోకి తీసుకోనున్న నిందితుల్లో బిహార్‌కు చెందిన షాద్‌మాన్ దిల్కష్ (ఎ4), ఢిల్లీకి చెందిన లక్కీ అహ్మద్ (ఎ7), రాజస్థాన్‌కు చెందిన జిషాన్ (ఎ9), పశ్చిమ బెంగాల్‌కు చెందిన మీర్ ఆసిఫ్ అలీ (ఎ10), పుణెకు చెందిన షారుక్ ఖాన్ (ఎ12), మహారాష్ట్రకు చెందిన షేక్ ఫయాజ్ రెహమాన్ (ఎ13) ఉన్నారు.కాగా, ఈ కేసులో మొత్తం 13 మందిపై కేసు నమోదు కాగా, పోలీసులు ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేశారు. వారిలో ఒకరు మైనర్ కావడంతో జువైనల్ హోమ్‌కు తరలించారు. మిగిలిన నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచి విచారణ కొనసాగిస్తున్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసిన వైనం

### - తాళ్లతో చెట్టుకు కట్టి అవమానించిన గ్రామస్తులు...



**సంగారెడ్డి** దామరగిద్ద గ్రామంలో అమానుషం..హెచ్‌బీఎం ఫైనాన్స్ పేరుతో అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారి భర్త ప్రభాకర్ గ్రామంలోని పలువురి వద్ద డబ్బులు తీసుకొని పారిపోయాడు.. ..దీంతో అంగన్ వాడీ టీచర్ ను తాళ్లతో చెట్టుకు కట్టి గ్రామస్తులు అవమానించారు. ఘగనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## మద్యానికి బానిసైన వృద్ధుడి ఆత్మహత్య

**ఆనందపురం** మద్యానికి బానిసైన ఓ వృద్ధుడు కుమారుడు డబ్బులు ఇవ్వలేదన్న మనస్తాపంతో




చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆనందపురం మండలం పరిధిలోని బోయపాలెం ప్రాంతానికి చెందిన పైలా నారాయణ స్వామి (60) గత పది సంవత్సరాలుగా నారాయణ ఉమెన్స్ కాలేజీలో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నారు ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు పైలా రాజేష్ అనిట్స్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తుండగా చిన్న కుమారుడు పైలా సురేష్ వేములవలసలో నివసి స్తున్నాడు భార్య మర ణించిన తర్వాత నారాయణ స్వామి కొంతకాలంగా ఇద్దరు కుమారుల వద్ద మారు మారుగా ఉంటూ వచ్చారు. అయితే ఇటీవల ఆయనకు మద్యం సేవించే అలవాటు ఎక్కువైంది ఈ నెల 7వ తేదీన వేములవలసలో నివసిస్తున్న తన చిన్న కుమారుడు సురేష్ వద్దకు వెళ్లి మద్యం కోసం డబ్బులు అడిగాడు అతిగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరమని భావించిన సురేష్ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించాడు దీంతో మనస్తాపానికి గురైన నారాయణస్వామి గురు వారం ఉదయం ఆనంద పురం సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ఉన్న మామిడి తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో

# మొట్టమొదటి సారిగా ఈ టెక్నాలజీ

**సికింద్రాబాద్ :** .సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సేఫ్ స్పైన్ సర్జరీ సూట్ ఏర్పాటు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో మొట్టమొదటి సారిగా ఈ టెక్నాలజీ ప్రారంభించినట్లు డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి తెలిపారు..స్పైన్ సర్జరీ టెక్నాలజీ లేని రోజుల్లో స్పైన్ సర్జరీలో కాంప్లికేషన్లు వచ్చేవి కానీ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకొని స్పైన్ సర్జరీలో స్పైన్ నావిగేషన్, హై స్పీడ్ డ్రిల్స్, ఖచ్చితత్వంతో కూడిన సేఫ్ స్పైన్ సర్జరీ టెక్నాలజీని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, కిమ్స్ సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి తెలిపారు. బేగంపేటలోని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకువచ్చిన స్పైన్ సూట్ టెక్నాలజీని గురువారం ప్రారంభించారు.. స్పైన్ సర్జరీ చికిత్సలో ఇదొక నూతన అధ్యాయమని,ఈ టెక్నాలజీ ద్వారా రోగికి ఖచ్చితత్వంతో చికిత్స అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. ఈ టెక్నాలజీలో స్పైన్ ఎండోస్కోపీ, ఖచ్చితత్వం కోసం అధ్యాతునిక నావిగేషన్, తక్కువ కణజాలం నష్టం కలిగించే విధంగా అల్ట్రాసోనిక్ బోన్ స్కాల్పెల్, వెంట్రుక కన్నా సన్నగా ఉండే నరాలను స్పష్టంగా విజువలైజేషన్ చేసి చూపించే హై ఎండ్ సర్జికల్ మైక్రోస్కోపీ, నరాల రక్షణ కోసం ఇంట్రా ఆపరేటివ్, హై స్పీడ్ డ్రిల్ వంటి సాంకేతిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

# ఉచిత విద్యుత్ కోసం చేనేత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలి




**విజయవాడ** విజయవాడ లో చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలుపై విద్యుత్, చేనేత మరియు జౌళి శాఖాధికారులతోమంత్రి సవిత గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. . ఏప్రిల్ 1వ తేదీ నుండి చేనేత మరియు పవర్ లూమ్ కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులకు: నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పవర్ లూమ్ (మగ్గం) కార్మికులకు: నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం బడ్జెట్‌ఈ పథకం కోసం సుమారు 150 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. అర్హులైన కార్మికులు ఈ నెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు.

# రేషన్ బియ్యం మాఫియాకు జర్నలిస్టుల అడ్డుకట్ట

**- ఆటో పట్టుకుని ఎస్ఓటీ పోలీసులకు అప్పగింత**

**- కొన్ని సంవత్సరాలుగా పెద్ద అంబర్ పేట లో రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్ద అంబర్‌పేటలో రేషన్ బియ్యం అక్రమ రవాణా దందాకు జర్నలిస్టులే చెక్ పెట్టిన ఘటన కలకలం రేపుతోంది. కొన్ని సంవత్సరాలుగా యథేచ్ఛగా సాగుతున్న ఈ మాఫియా కార్యకలాపాలు స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. "అడ్డుకుంటే దాడులు తప్పవు.. దమ్ముంటే రిపోర్టర్లు పట్టుకోండి" అంటూ మాఫియా లో సలీం, బాబు, కాజా బాయ్, బాబా ఇబ్రహీం సవాల్ విసిరిన మాఫియా నేతలకు సమాధానంగా హైదరాబాద్ స్టాఫ్ రిపోర్టర్లు రంగంలోకి దిగారు. పక్కా సమాచారంతో నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోలను అడ్డగించి పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాన్ని ఎస్ఓటీ పోలీసులకు అప్పగించడంతో మాఫియా గుట్టు రట్టయింది. పట్టుబడిన బియ్యం పరిమాణం భారీగా ఉండటం ఏకంగా డీలర్ల నుండే రేషన్ బియ్యం సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో రేషన్ బియ్యం అక్రమ దందా స్థాయి ఎంత విస్తరించిందో తెలియజేస్తోంది. ఇక పెద్ద అంబర్‌పేట పరిధిలో రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. కొంతమంది అధికారుల కనుసైగల్లోనే ఈ అక్రమ రవాణా కొన్ని సంవత్సరాలుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం వల్లే మాఫియా మరింత బలపడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద అంబర్పేట పరిధిలో భారీ డంపింగ్ ఏర్పాటు చేసి రేషన్ బియ్యం భారీగా నిల్వలు ఉన్నట్లు ఆటో డ్రైవర్ తెలిపారు. అయితే ఎస్ఓటి పోలీసులు, స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు సివిల్ సప్లై అధికారులు వెంటనే దాడులు చేసి రేషన్ బియ్యం గోదామును పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణాను డిసిఎస్ఓ వనజాత దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకపోవడం దాడులు చేయించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రిపోర్టర్లే రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్నప్పుడు విధులు నిర్వహించే అధికారులు ఎందుకు అడ్డుకుంటలేరు వాళ్ళ ఉన్నత అధికారులకే తెలియాలని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పేదల కోసం ఇస్తున్న బియ్యాన్ని దోచుకుంటున్న ఈ మాఫియాపై ప్రభుత్వ అధికారులే కఠిన చర్యలు తీసుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కట్టడి చేయలేకపోతే మాఫియాలే రాజ్యమేలే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

## అమరజీవి కామ్రేడ్ చంద్రా రాజేశ్వరరావును

# ఆదర్శంగా తీసుకోవాలి

**- సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి**



**దాచేపల్లి** :నేటితరం నాయకులు అమరజీవి కామ్రేడ్ చంద్రా నాగేశ్వరరావు ని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. గురువారం నారాయణపురం సిపిఐ మండల కార్యాలయంలో రాజేశ్వరరావు 32వ వర్ధంతి జరిగింది. రాజేశ్వరరావు చిత్రపటానికి బుర్రి కృష్ణారెడ్డి తెలనాకుల సత్యనారాయణ పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, రాజేశ్వరరావు జమీందారు కుటుంబాలలో జన్మించారని బెనారస్లో డాక్టర్ చదువుతూ భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొనడానికి ఇండియా వచ్చారు. రాజేశ్వరరావు కార్ల మార్క్స్ లెనిన్ ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరినారు తనకు వచ్చిన ఆస్తి మొత్తం పేద ప్రజలకు పంపిణీ చేశారు అన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా ఆటలు పాటలు పెట్టి యువకులను చైతన్య పరిచినారు. రాజేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీకి సిపిఐ జాతీయ కార్యదర్శిగా 24 సంవత్సరాలు పని చేశారు. రాజేశ్వరరావు అనేక దేశాలలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ వేదికల మీద ప్రసంగించారు. దేశంలో రాజేశ్వరరావు నాయకత్వంలో ప్రజలకు సాగుభూమి నివేశి స్థలాలు లక్షలాది ఎకరాలు పంపిణీ చేశారని అన్నారు మతతత్వ శక్తులకు ఎదురొడ్డు పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమెర వెంకటరావు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, రేపూరి రామయ్య, తమ్మిశెట్టి శ్రీరాములు, వి. వెంకటేశ్వర్లు, ఎస్కే ముస్తఫా, యెడ్ల భాస్కర్, కోళ్లూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో మంచినీటి

# చలివేంద్రం ప్రారంభం



**మాచవరం** మండల కేంద్రమైన మాచవరం కిరాణా మర్చంట్ బజార్లో గురువారం వివిధ గ్రామాల నుండి వచ్చే బాటసారులకు , స్థానికులకు మినరల్ వాటర్ కూలింగ్ చలివేంద్రాన్ని గురువారం నిర్వాహకులు సూరే నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. గత 30 సంవత్సరాలకు పైగా ఈ చలివేంద్రాన్ని సూరే వెంకట సుబ్బారావు కుమారులు సూర్య వెంకటేశ్వర్లు, సూరే నాగేశ్వరరావు సప్తగిరి ట్రేడర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ చలివేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేటి వెంకటేశ్వర్లు, రామయ్య, తీరం దాసు, శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



**రుద్రవరం.**మండలంలోనిఆలమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి గొల్లపాములేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటులో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి డాక్టర్ నాగ ప్రసన్న మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దటిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఇంటింటి చెత్తసేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి పాములేటి నిఆదేశించారు. ఈ కార్యక్రమంలోశిలబోయిన చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు పత్తిబ్రహ్మయ్య.టిడిపి నాయకులు పత్తి బాచేపల్లి నారాయణ . పత్తిలక్ష్మీనారాయణ. ఉపాధి హామీ సహాయకుడు గురప్ప మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటల వైపు

# రైతులు మొగ్గు చూపాలి

**- మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు**

**తుగ్గలి**: తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లిని ముందుగా సాగు చేయడం వల్ల రైతులు చాలా సమస్యలను ఎదుర్కోవాలని ఆయన తెలియజేశారు. ఒకేసారి పెద్ద మొత్తంలో మార్కెట్లోకి ఉల్లి రావడం వల్ల ధరలు చాలా వరకు తగ్గుతాయని,ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో మేఘావృతమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లిపాయలు సరిగ్గా ఎండకపోవడం వలన ఉల్లి దుంపలు కుళ్ళిపోవడం,నిరంతర మేఘావృత వాతావరణం కారణంగా సరిగా ఉల్లిగడ్డ గట్టిపడకపోవడం,అధిక తేమ శాతం కారణంగా నిల్వ నాణ్యత తగ్గిపోవడం ద్వారా మార్కెట్ నందు ఉల్లిగడ్డకు డిమాండ్ తగ్గి ధరలు పతనమవుతాయని ఆయన తెలియజేశారు.పండించిన ఉల్లి ధరలు పతనమవడంతో రైతులు చాలావరకు నష్టపోతారని ఆయన తెలియజేశారు. కావున తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటలైనటువంటి ఆముదం,కంది,సజ్జ మరియు నీటి సదుపాయం ఉన్న రైతులు వేరుశెనగ, కంది,ఆముదం,పెసర పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండలం నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సామల నవీన్ కుమార్



**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సామల నవీన్ కుమార్. జిల్లా కలెక్టర్ మంగళవారం తహసిల్దారులను డిప్టేషన్పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి ప్రక్రియలో భాగంగా కోహెడ మండలం తహసీల్దారుగా సామల నవీన్ కుమార్, నయాబ్ తహసిల్దార్ కోహెడ, తహసిల్దార్ పిఎసి గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. మరియు మండల గిర్ధవార్ గా ఆర్. సంజీవ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు బి. రాములు, గిర్ధవార్ బి. ఎల్లయ్య, మండల సర్వేయర్ జైపాల్ గౌడ్, గ్రామ పాలన అధికారులు, మీ సేవ, భూభారతి ఆపరేటర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతన తహసిల్దార్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానం చేశారు.

## కొలిమిగుండ్లలో ఈనెల 11న

# మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటన

**కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల గ్రామంలో ఈనెల 11న రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి గురువారం నాడు తెలిపారు. ముందుగా కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం మండలంలోని 15 గ్రామాలలో నూతనంగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొని తన ప్రసంగాన్ని వినిపిస్తారు. కావున మండలంలోని నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మూలే రామేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి వి ఆర్ లక్ష్మీరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, కృష్ణ రంగారెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, అంబటి ప్రకాష్ రెడ్డి, లోకే పల్లె మధుప్రసాద్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రమణమ్మ, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్రవరం మండలం తాసిల్దార్‌గా నాగ వీణ.



**రుద్రవరం.** రుద్రవరం మండలం తాసిల్దారుగా నాగవీణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ధోనిర్లెండ్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మంగళగిరి లోని భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ కార్యాలయంలో సిసిఎల్ఏ గా విధులు నిర్వహిస్తున్న నాగ వీణను రుద్రవరం మండల తాసిల్దారుగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దారును అధికారులు సన్మానించారు.

## అత్యాధునిక హంగులతో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనం ను ప్రారంభించిన హోం మంత్రి



**ఏలూరు** మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ, భవిష్యత్ అవసరాలకు అను గుణంగా ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయ ప్రాంగణం నకు అతి సమీపములో నిర్మించిన నూతన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత ప్రారంభించారు.సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో, 2 కోట్ల 73 లక్షల రూపాయల భారీ వ్యయంతో అన్ని రకాల హంగులతో ఈ రెండం తస్తుల భవనాన్ని నిర్మించారు.?? భవనము లో శిశు సంరక్షణ కేంద్రం స్టేషన్ కు వచ్చే మహిళలతో పాటు వారి చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా 'చిల్డ్రన్స్ ప్లే ఏరియా' మరియు అవసరమైన సదుపాయాలను కల్పించడం ఈ భవనం యొక్క ప్రత్యేకత. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ ఈ రోజు పెదపాడు ను ప్రారంభించినట్లు ముందుగా నిర్వ హించిన పోలీస్ స్టేషన్ యొక్క స్థితి గతులను చూసి తాను ఎంతో ఆవేదన చెంది నట్లు అటువంటి వసతులు లేనటువంటి ప్రాంతంలో ఉద్యోగ నిర్వహణ చేసినటు వంటి ఆ పోలీస్ స్టేషన్ అధికారులను అభినందించినారు.

## రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికురాలు మృతి



**హైదరాబాద్** రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందింది. అంబర్పేట్ అలీ కేఫ్ చౌరస్తాలో ఈ ఘటన చోటు చేసుకుంది. నడుచుకుంటూ వస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు ఎం పుష్ప పై బస్సు టైర్ పడి మృతి చెందింది. అంబర్పేట్ అలీ కేఫ్ చౌరస్తాలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికురాలుగా విధులు నిర్వహిస్తుంది. విషయం తెలుసుకున్న అంబర్ పేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గంటల వ్యవధిలోనే మిస్సింగ్ బాలిక

# ఆచూకీ లభ్యం

**- కేడీపేట పోలీసుల సత్వర స్పందన**



**నర్సీపట్నం** : నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలోని కేడీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు ఉదయం అదృశ్యమైన ఒక బాలికను పోలీసులు అత్యంత వేగంగా స్పందించి సురక్షితంగా గుర్తించారు. కేసు నమోదైన కేవలం మూడు గంటల్లోనే బాలిక ఆచూకీ కనిపెట్టి, తల్లిదండ్రుల చెంతకు చేర్చడం పోలీసుల సమర్థతకు నిదర్శనంగా నిలిచింది.సంఘటన వివరాలు ఈ రోజు ఉదయం సుమారు 8:30 గంటలకు బాలిక మిస్సింగ్ అయినట్లు తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు అందింది.నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సి.ఐ. రేవతమ్మ పర్యవేక్షణలో కేడీపేట ఎస్సై రిషికేష్ రావు తన సిబ్బందితో కలిసి తక్షణమే రంగంలోకి దిగారు. ఈ ఆపరేషన్ కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో గాలిస్తూనే, మరోవైపు సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి సమన్వయంతో వ్యవహరించారు. ఈ క్రమంలో బాలిక తూర్పు గోదావరి జిల్లా గండిపేట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే అక్కడికి చేరుకుని బాలికను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించి, వారికి భరోసా కల్పించారు. సకాలంలో స్పందించి, చాకచక్యంగా వ్యవహరించి గంటల వ్యవధిలోనే కేసును ఛేదించిన నర్సీపట్నం రూరల్ సి.ఐ. రేవతమ్మను, కేడీపేట ఎస్సై రిషికేష్ రావును మరియు వారి సిబ్బందిని డీఎస్పీ పి.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత హెచ్ఓడిలతో సమీక్ష సమావేశం

**- జిల్లా ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనులు వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి** జిల్లా కు రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై జాయింట్ కలెక్టర్. ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు లతో కలసి సంబంధిత హెచ్ఓడిలతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్. డా, ఎస్. వెంకటేశ్వర్ బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరం నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా,మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్‌సిఎం ద్వారా మంజూరైన పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, విద్య, వైద్యం, వ్యవసాయం, రహదారులు, పరిశ్రమలు వంటి కీలక రంగాల్లో మంజూరైన పనులను ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేయాలని సూచించారు. ప్రాజెక్టుల పురోగతిపై వారానికొకసారి సమీక్ష నిర్వహించి, ఎటువంటి ఆలస్యం లేకుండా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.అలాగే, పనుల అమలులో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని చెప్పారు. సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారం పొందాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన మంజూరుల వివరాలు, ప్రస్తుత పురోగతి, ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సమావేశంలో ఏ ఎస్పి రావిమనోహరచ్చారీ, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా, ఆర్ అండ్ బి ఎస్ ఈ, రాజా నాయక్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, సివిల్ సప్లై అధికారి శేషు రాజు, ఏ పి ఎమ్ ఐ పి పి డి చిన్న రెడ్డయ్య, గృహనిర్మాణం శాఖ పి డి, ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్,పంచాయతీ రాజ్ ఎస్ ఈ మధుసూదన్, అటవీ శాఖ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి నగర్‌లో నూతన బోరు ఏర్పాటు

**- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలతో త్రాగునీటి సమస్యకు ఉపశమనం...**

**రేణిగుంట** రేణిగుంట మండలంలోని జ్యోతి నగర్, రమణ విలాస్ సర్కిల్ వద్ద త్రాగునీటి సమస్య పరిష్కారానికి కీలక చర్యగా నూతన బోరు ఏర్పాటు చేపట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు,రేణిగుంట తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బోరు త్రవ్వక పనులు ప్రారంభించి, పూజలు నిర్వహించిన అనంతరం బోరు ఏర్పాటు చేశారు.ఈ బోరు ఏర్పాటు ద్వారా గ్రామంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీసుకున్న చర్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ బోరు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. జ్యోతి నగర్ ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి చంద్ర, ఆర్డబ్ల్యుసి సిద్ధారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాదం, యూనిట్ ఇంచార్జి బాబు, మేరీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై టిడిపి నేత బుద్దా వెంకన్న ఫైర్

**విజయవాడ** మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన మావిగన్ సూత్రాన్ని చూసి ప్రజలు ఛీ కొట్టారు. వారికి వంత పాడుతున్న వందమాదిగల తీరును వేమూరి రాధాకృష్ణ చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ లో ఆరితేరిన జగన్ మావిగన్ ట్రోల్స్ నుంచి తప్పుకునేందుకు రాధాకృష్ణ మీద పడ్డాడని అన్నారు. ద్రబాబు, లోకేష్ లకు ఆంధ్రజ్యోతి కి ఏంటి సంబంధం. పత్రిక కార్యాలయం పై దాడి చేస్తే ఖండించకూడదా. రాధాకృష్ణ పై దాడి చేస్తా, అరెస్టు చేస్తా అని బెదిరిస్తావా. ముందు నీ సాక్షిలో రాసిన నీచపు రాతలకు నిన్ను ఎన్నిసార్లు కొట్టాలి , ఎన్నిసార్లు అరెస్టు చేయాలి. నీ తల్లి విజయమ్మ నీ గురించి లేఖ రాస్తే నీ పత్రికలో రాశావా. అమరావతి మహిళలు వేశ్యలు అంటే... నీ సాక్షిలో రాశారు. భారతీరెడ్డి వాళ్లకు క్షమాపణ లు ఎందుకు చెప్పలేదు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిని అవమానిస్తే మద్దతు పలికింది నీవు కాదా అని ప్రశ్నించారు.చంద్రబాబు, లోకేష్ ఖండించ లేదని మాట్లాడే హక్కు నీకు ఉందా. సొంత చెల్లి నే తిట్టించిన నువ్వా మహిళల హక్కు ల గురించి మాట్లాడేది. నీ మావిగన్ ట్రోల్స్ కాకుండా ఉండదుకే రాధాకృష్ణ పై బురద జల్లుతున్నావు. నీవు చెప్పినట్లు రాయని చానల్స్, పత్రికలను బెదిరిస్తావా.. నీ పాదయాత్ర తో చంద్రబాబు కు సినిమా చూపిస్తావా . గతంలో రాంగోపాల్ వర్మ తో నువ్వు సినిమాలు తీయిస్తే ప్రజలే ఛీ కొట్టారు. లోకేష్ బాబు తన పాదయాత్ర ద్వారా నీకు ఇప్పటికే సినిమా చూపించాడుగా . చంద్రబాబు వరకు అక్కర్లేదు... లోకేష్ బాబు కే ట్రైలర్ చూపించ లేవు. సాక్షి పేపర్ పెట్టిన నాటి నుంచీ నీ ఎంపి నుంచి సర్పంచ్ వరకు ఒక్క వార్త రాశావా. గత ఐదేళ్ళ పాలనలో వేల కోట్లు దోచుకుంది మీరు. ఒక్క అవినీతి గురించి అయినా నీ సాక్షి లో రాశావా. చంద్రబాబు, లోకేష్ లకు నీలాగా పత్రికలు లేవు. అమరావతి మహిళలను నీచంగా మాట్లాడింది మీ వైసిపి నేతలు కాదా. ఏనాడైనా తప్పు గా మాట్లాడాం అని మీరు క్షమాపణ చెప్పారా. రాధాకృష్ణ మహిళలను ఎక్కడ అవమానించారు. నీ చుట్టూ ఉన్న వారు నువ్వు తానా అంటే తందానా అంటున్నారని ఘాటుగా చెప్పారు. నీకే సినిమా అయిపోయింది... వచ్చే ఎన్నికలలో ప్రజలే నిన్ను తరమి కొడతారు. నీకు అసలు నీతులు చెప్పే కనీస అర్హత ఉందా అని అన్నారు.

## పంటను దోచుకున్నారు

**- దళిత రైతు భార్య అవేదన**

**మైలవరం** కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను తరలిస్తుండగా అడ్డగించి, నిందితులు లారీ తాళాలు లాక్కున్నారని రైతు భార్య రుక్మిణి అరోపించింది. మైలవరం మండలం తోలుకోడులో దళిత రైతు కుటుంబం పై ముగ్గురు వ్యక్తులు తమ బలగంతో పాశవిక దాడికి పాల్పడ్డారని ఆరోపించింది. కులం పేరుతో దూషిస్తూ, పొత్తు కడుపులో తన్ని, చీర లాగారని బాధితురాలి ఆవేదన. ట్రాక్టరును అడ్డుపెట్టి రాత్రంతా లారీని, రైతు కుటుంబాన్ని అక్రమంగా నిర్బంధించారు. గుండె వ్యాధితో ఉన్న భర్త ప్రసాద్ను కూడా కనికరం లేకుండా శారీరకంగా హింసించారు. నిందితులు కుల వివక్షతో బెదిరింపులకు దిగారని వెల్లడించింది.ఎమ్మెల్యే అండ ఉందంటూ రాయల శ్రీను అనే వ్యక్తి తమను చిత్రహింసలకు గురిచేస్తున్నారని రుక్మిణి ఆరోపించింది. దళితులను కాపాడి,తమకు రక్షణ కల్పించాలంటూ సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్లకు వేడుకుంది.

## ప్రభుత్వ డిగ్రీ కాళాశాల

## నూతన భవనం ప్రారంభం

**- పాల్గోన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

**హైదరాబాద్** విద్యా అనే ఆయుధాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటే విద్యార్థులు తమ జీవితాలనే కాకుండా ప్రపంచాన్నే మార్చగలరని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. కూకట్పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డితో కలిసి ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కళాశాల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధి కోసం పీఎం ఉషపథకం కింద నిధులు మంజూరయ్యాయి దీనిలో భాగంగానే భవన నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. అలాగే డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి 2.8 కోట్లు తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నేడు కళాశాలలో 1,679 మంది విద్యార్థులతో అందులో 770 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు .విద్యార్థుల కోసం 11 కొత్త తరగతి గదులు, 5 అత్యాధునిక ల్యాబ్లు మరియు మహిళా విద్యార్థినుల కోసం ప్రత్యేక వెయిటింగ్ రూమ్ను సిద్ధం అని చెప్పారు.విద్యార్థుల సౌకర్యార్థం 86 ల్యాప్టాప్లను ఉచితంగా పంపిణీ చేశారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల రాష్ట్రం, దేశం మరియు ప్రపంచ గమనంపై అవగాహన ఏర్పడుతుంది. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రయోగాత్మక విద్యపై దృష్టి పెట్టాలి. ప్రతి విద్యార్థికి స్పష్టమైన కెరియర్ పాత్ ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు.

### రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

## ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

**హైదరాబాద్** హైదరాబాద్ నగరం ఎంతో మంది కుస్తీ వీరులను అందించిందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ స్థాయిలో రెజ్లింగ్ ఛాంపియన్స్ గా నిలిచారని తెలిపారు. హైదరాబాద్ కోఠి లోని విక్టోరియా ప్లే గ్రౌండ్స్ లో అండర్ 17 హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల యువత ప్రతిభ ఉన్నప్పటికీ జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని పేర్కొన్నారు. కుస్తీ పోటీల వల్ల శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఒక ప్రణాళిక రూపొందించి , కుస్తీ ఆటకు పూర్వ వైభవం తీసుకొస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

## బిఆర్ఎస్వి పోరుబాట

ముసారాంబాగ్ మూసి పరివాహక ప్రాంతం వాంబే బస్తి వాసులకు బాసటగా నిలుస్తామంటూ బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులుమరియు ముసరాంబాగ్ బిఆర్ఎస్వి నాయకుడు నరేష్ యాదవ్ బస్తీలో పర్యటించి మూసి బాధితులకు అండగా ఉంటాను భరోసా ఇచ్చారు.నరేష్ మాట్లాడుతూ ఇక్కడ మా ఇల్లును కూలిస్తే అక్కడ మీ ఇంటికి 100 బుల్డోజర్లు పంపి ఇంటితోపాటు నిన్ను నీ టీం ని బుల్లోజర్ల కింద చేసి తొక్కి స్తామనిరేవంత్ రెడ్డి జాగ్రత్త నీ లుచ్చా రాజకీయాలు మానుకో పేద ప్రజలందరూ కూల్చడం మానుకో మా పేదల జోలికి వస్తే మీ అంతు చూసేదాకా వదల అంటూ హెచ్చరించారు...

## పోలీసులు వేధిస్తున్నారు

**- టవరెక్కి యువకుడి నిరసన**

**మంగళగిరి** మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో ఎర్రబాలెంలో సెల్ ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యకి ప్రయత్నిస్తున్న యువకుడు తన మరణానికి మంగళగిరి సీఐ వీరాస్వామి డీఎస్పీ మురళీకృష్ణ అని తనపై తప్పుడు కేసులు కట్టి వేధిస్తున్నారని యువకుడు ఆరోపణ.. తనపై కేసులు కట్టమని స్థానిక అధికారి పార్టీకి చెందిన పార్టీ పెద్దలు పోలీసులకు చెప్పారని ఆ యువకుడు తన సెల్ ఫోన్ లో సెల్ఫీ వీడియో ద్వారా తన వేదనను తెలియజేశాడు.

## కార్మిక వర్గం, కష్టజీవుల హక్కుల దినోత్సవం "మేడే"కార్యక్రమం విజయవంతం చేయండి.

ప్రపంచ కార్మిక దినోత్సవం"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురి జాల శ్రీధర్ పిలుపు.

ఈరోజు బోయిన్పల్లి మండలం నీలో జ్ పల్లి గ్రామంలో హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో మే 1న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం 140,వ, “మే డే”కార్యక్రమం ,

బోయినపల్లి మండల కేంద్రములో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈరోజు,నీలోజ్ పల్లి లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ×ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం, కార్మికులకు కనీస హక్కులు ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని ఆ పోరాటంలో ఎంతో మంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం జరిగిందని ఆ పోరాటంలో అమరులైనటువంటి వారి త్యాగాల గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం, కష్టజీవులు అందరూ మే 1వ తేదీన కార్మికుల హక్కుల పోరాట దినోత్సవం,మండల కేంద్రములో జరిగే,"మే డే"కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులందరూ,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది. కేంద్ర ములో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ,8, గంటల పని ని పెట్టుబడిదారులకు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని మళ్లీ బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత మరియు ఇతర హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ"మే డే"స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరుగుతుంది. మే 1వ, తేదీన జరిగే మేడే దినోత్సవం బోయిన్పల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి, ఇక్కడ ఉన్న ఈ ప్రాంతం వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక, సహాయ సహకారాలు అందించి"మే డే"కార్యక్రమాల విజయవంతంలో భాగస్వాములు కావాలని కార్మిక వర్గానికి బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మరియు,నిలో జ్ పల్లి హ మాలీ సంఘం అధ్యక్షులు, సింగి రెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల మల్లయ్య, కొనుకటి రవీందర్, లింబద్రి,తదితరులు పాల్గొన్నారు.

## పెనుబర్తిలో సూర్యాఘర్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు**గురువారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి గ్రామం చెర్లో ఎస్.టి. సంఘంలో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేసారు.ఎమ్మెల్యేశ్రీధర్ రెడ్డి మాట్లాడూతూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపుగా 3 వేల మందికి 36 కోట్ల రూపాయల నిధులతో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి శ్రీకారం చుట్టాం.?? పెనుబర్తి, కలివెలపాలెం, మాదరాజుగూడూరు, కాకుపల్లి గ్రామాల ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను పరిష్కరించే దానికి స్థానిక శాసనసభ్యుడిగా సిద్ధంగా ఉంటా. ?? 3 ఫేజ్ కరెంటు పనులు 100 శాతం పనులు పూర్తిచేసి నెల్లూరు జిల్లాలోనే నెల్లూరు రూరల్ ప్రథమస్థానం మని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, నెల్లూరు ట్యాంక్ సప్లై డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ ఏలూరు శివయ్య నాయుడు, టీడీపీ నాయకులు పల్లంరెడ్డి భాస్కర్ రెడ్డి, చిరమన శ్రీనివాసులు రెడ్డి, జానాబత్తిన రవి, సుమంత్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, ఏలూరు శీనయ్య నాయుడు, అలగల మల్లికార్జున, చిట్టేటి రవీంద్ర రెడ్డి, తుమ్మతాటి రవి, తాంద్ర పెంచలయ్య, తాంద్ర నాగేంద్ర, జి. మనోహర్, షేక్ సుభాన్ జాన్, జి. అంకయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 42 ఏళ్ల తరువాత సొంత ఇంటికి తిప్పిరి తిరుపతి

**జగిత్యాల** మావోయిస్ట్ పార్టీ మాజీ అగ్రనేత దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి గురువారం నాడు కోరుట్లకు చేరుకున్నారు. దాదాపు 42 ఏళ్ల తర్వాత స్వంత ఇంట్లో అడుగుపెట్టారు. లొంగిపోయి అనంతరం నెల రోజుల పాటు ఇప్పటి వరకు తిప్పిరి తిరుపతి హైదరాబాద్ లోనే ఉన్నారు. కుటుంబసభ్యులు హైదరాబాద్ వెళ్లి స్వంత ఇంటికి రావాలని తీసుకు వచ్చారు. అయనకు సన్మానం చేస్తూ చిన్ననాటి మిత్రులు స్నేహితులు స్వాగతం పలికారు.దేవ్ జీ మాట్లాడుతూ స్వంత ఇంటికి రావడం చాలా సంతోషంగా ఉంది. కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులను కలవడం చాలా సంతోషం అని అన్నారు.రాజకీయ పరమైన విషయాలు మాట్లాడం సరి కాదు. అన్ని విషయాలు హైదరాబాద్ లోనే మీడియా తోనే మాట్లాడాను. ఇంటికి వస్తానని కలలో కూడా ఊహించలేదని అన్నారు.

## మంత్రి అనితకు ఎమ్మెల్యే చింతమనేని స్వాగతం



**దెందులూరు** ఏలూరు జిల్లా పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కు అప్పన్నవీడు లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.తరువాత మంత్రి అప్పన్నవీడు అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమెకు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించారు. హోం శాఖ మంత్రి అనిత కి సాంప్రదాయ బద్ధంగా చీర, సారెను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందించారు. కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి, రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, సహా కూటమి నాయకులు పాల్గోన్నారు.

## చిలకలూరిపేటలో తప్పిన పెను ప్రమాదం

**చిలకలూరిపేట** చిలకలూరిపేట విజయ బ్యాంకు సెంటర్ లో టిఫిన్ హోటల్ లోకి బెలానో కారు అదుపుతప్పి వేగంగా దూసుసుకువెళ్లింది.

దాంతో హోటల్ ల్లోని వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గంజాయి మత్తులో యువతీ యువకులు వేగంగా కారు నడిపినట్లు సమాచారం. ప్రమాద సమయంలో కారు లో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు వున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, యువతి యువకులు ను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. అనంతరం రోడ్డుపై పడి ఉన్న బోర్డును, ప్రమాదానికి గురైన కారును తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో స్కూల్స్, కాలేజీలు ఉండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురైయారు.

### ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిబా పూలే

## 199వ జయంతోత్సవం

సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను ఏప్రిల్ 11న శనివారం టిటిడి ఘనంగా నిర్వహించనుంది.తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఉదయం 10 గం.లకు జయంతి ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడిలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొననున్నారు.

## నల్లమల అటవీ ప్రాంతంలో కార్చిచ్చు

**నంద్యాల** నల్లమలఆటవీ ప్రాంతం మహానంది ఆలయం సమీపంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. భారీగా ఎగసిపడుతున్న మంటలకు సమీప గ్రామస్థులు, భక్తులు ఆందోళన చెందుతున్నారు. మంటలు ధాటికి ప్రజలతో పాటు అడవిలో నివసించే పక్షులు, మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి.

## భర్తను చంపిన భార్య

**మల్కాజ్ గిరి** అన్నదమ్ములతో కలిసి భర్తను హతమార్చిన భార్య చీరతో ఉరివేసి, తలను నేలకేసి కొట్టి హత్య చేసిందని ఆరోపిస్తున్న మృతుడి తల్లి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన భార్య సోనితో కలిసి జీవనోపాధి కోసం 16 ఏండ్ల క్రితం హైదరాబాద్కు వచ్చి ఘట్కేసర్ మండలం, అన్నోజిగూడలోని లక్ష్మీనరసింహా కాలనీలో నివసిస్తూ కూలీలుగా పనిచేస్తున్న రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలం, కర్కల్ పహాడ్ గ్రామం, నార్లకుంట తండాకు చెందిన జాతవత్ నరేందర్ (40) వారికి కుమారుడు, ఒక కుమార్తె ఉండగా, కుమారుడు హాస్టల్లో ఉంటూ చదువుకుంటుండగా.. తల్లిదండ్రుల దగ్గర ఉంటూ చదువుకుంటున్న కుమార్తె అయితే నరేందర్, సోనీలకు మద్యం సేవించే అలవాటు ఉండడంతో.. మద్యం మత్తులో తరచుగా గొడవ పడుతున్న భార్యాభర్తలు నిన్న ఉదయం 10 గంటలకు నరేందర్ మరణించాడని, అతని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారని మృతుడి తల్లికి సమాచారం అందించిన పోలీసులు తన కుమారుడిది సహజ మరణం కాదని, కోడలు సోని పథకం ప్రకారం ఆమె సోదరులు నానావత్ రమేశ్, నానావత్ భాస్కర్ల సహకారంతో నరేందర్ మెడకు చీరతో ఉరివేసి, తలను నేలకేసి కొట్టి హత్య చేసిందని, దీంతో తలకు తీవ్ర గాయాలై మరణించాడని ఆరోపిస్తూ ఫిర్యాదు చేసిన నరేందర్ తల్లి ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భవ దినోత్సవం

**హైదరాబాద్** ఎన్ ఎస్ యూ ఐ 56వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కోట దుర్గారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి హాజరై ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పోటీ పరీక్ష పుస్తకాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యూ ఐ అనేది ఇందరగాంధీ ఆలోచన విధానంతో పుట్టుకొచ్చిన విద్యార్థి సంఘం అన్నారు.

అనేక యూనివర్సిటీ కాలేజీలలో కమిటీ వేసుకొని ఏర్పాటు చేసుకుంది. అనేక ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి సంఘం అని గర్వాంగా చెపుతున్నాం అని అన్నారు . 55 సంవత్సరాల నుండి దేశంలో నలు మూలలనుండి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఎన్ ఎస్ యూ ఐ సంఘం ముందు ఉండి పోరాడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థి నాయకులు, విద్యార్థి, విద్యార్థినిలు పాలుగోన్నారు. ..

## పాదయాత్రను జయప్రదం చేయండి

**ఆత్మకూరు** వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలంటూ ఏప్రిల్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి ప్రతాప్ పిలుపునిచ్చారు. పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వము కొత్తగా చేపట్టిన ఉపాధి హామీ పథకం వల్ల రైతు కూలీలు నష్ట పోయే ప్రమాదం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ గారు కూడా పాల్గొంటున్నట్లు చెప్పారు. కావున పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఉపాధి కూలీలు కార్మికులంతా పాల్గొని పాదయాత్ర విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు మృతుజాభి,రత్నమ్మ, దేవమ్మ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## వరదకాలువ భూముల ఆక్రమణపై

# చర్యలు తీసుకోవాలి

**- విలాసాగర్ సర్పంచ్ కనుకయ్య**

**- పాలకవర్గం సభ్యులతో కలిసి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామంలో వరదకాలువ పక్కన గల భూముల ఆక్రమణ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. వరదకాలువ నష్టపరిహారం పొందిన కొందరు రైతులు తిరిగి అదే భూములను అక్రమంగా ఆక్రమించి,ఇతర రైతులు తమ వరి ధాన్యాన్ని ఆరబోసుకోవడాన్ని అడ్డుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు గురువారం బోయినిపల్లి మండల తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నష్టపరిహారం పొందిన తర్వాత కూడా భూములను ఆక్రమించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యల వల్ల ఇతర రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.ఆక్రమణకు పాల్పడుతున్న రైతులపై తక్షణ చర్యలు తీసుకొని, భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని సాధారణ రైతులకు ఉపయోగపడేలా చూడాలని వినతిపత్రంలో కోరినట్లు సర్పంచ్ కనుకయ్య తెలిపారు.

## దుబ్బాక గ్రామంలో ఆయిల్ పామ్ పంటల సమావేశం



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో దుబ్బాక గ్రామంలో ఆయిల్ పామ్ పంట గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును పలు రకాల సబ్సిడీ లతో సాగును ప్రోత్సహిస్తుందని,ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత నిరంతర ఆదాయాన్ని 30 సంవత్సరాల పాటు ఇస్తుందని,కోతులు ముట్టని, పందుల బెడద దొంగల బెడద లేని తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని తెలిపారు. ఎన్ ఎం ఇ ఒ - (ఒ పి )స్కీమ్ కింద ఈ కింది సబ్సిడీలు ఉన్నాయి1)మొక్కలకు 90%రాయితీ కింద రైతు కేవలం ఒక ఎకరానికి 1000 చొప్పున జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు.2) ఆయిల్ పామ్ మధ్యలో అంతర పంటల సాగు(మొక్కజొన్న, జొన్న, పసుపు, కూరగాయలు, సోయా ఇ టి సి ) చేసినందుకు గాను ఎకరానికి 4200/ చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తున్నామని

3) ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు ఉన్నవారికి 90% రాయితీ, ఎస్ సి/ ఎస్ టి రైతులైతే 90 % రాయితీ,5 ఎకరాల మీదా సాగు చేసేవారు 70% రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యన అధికారి రోహిత్ ,ప్రీ యూనిక్ కంపెనీ ఏరియా క్లస్టర్ ఆఫీసర్ భూమేష్ , ఏ ఇ ఒ స్నేహలత , సరోజినీ దేవి,సర్పంచ్ శేఖర్ రెడ్డి ఉప సర్పంచ్ విడిసి సభ్యులు నరేష్ గౌడ్ ,వార్డు సభ్యులు అలానే గ్రామ ప్రతినిధులు గ్రామ రైతులు హాజరైనారు.

## గోదావరిఖని సింగరేణి స్టేడియంలో సామాజిక సమతా వేదిక ఆధ్వర్యంలో.

**అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన. ఎంపీ వంశీకృష్ణ.**



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించిన క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాలలో తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులపై పార్లమెంట్ లో గలమెత్తి మాట్లాడడం జరిగింది ఆంధ్ర ప్రాంతానికి ఎక్కువ నిధులు కేటాయిస్తూ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు తెలంగాణ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఎంపీ కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాంత ప్రజలకు ఎందుకు న్యాయం చేయడం లేదంటూ ప్రశ్నించడం జరిగింది పది సంవత్సరాలు దేశాన్ని పాలిస్తున్న బిజెపి తెలంగాణ ప్రాంతానికి ఎందుకు అన్యాయం చేస్తుందని అడగడం జరిగింది ఆంధ్రలో 9 విమానాశ్రయాలు ఉంటే తెలంగాణలో మాత్రం ఒకటే ఎయిర్ పోర్ట్ ఉండడం ఏంటి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి కావాలని పలుమార్లు ప్రస్తావించిన నిధులు కేటాయించడం లేదు కార్మికుల సంక్షేమం కోసం ఈఎస్ఐ ఆసుపత్రి వచ్చేంతవరకు పోరాడుతాం గతంలో దివంగత కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి తీసుకువచ్చిన సింగరేణి పెన్షన్ పెంచాలని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది సింగరేణి విశ్రాంతి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేలా చర్యలు చేపడతాం సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు కోసం పార్లమెంట్ లో మాట్లాడడం జరిగింది పెద్దపల్లి పార్లమెంటు ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నారు

## తెలంగాణ లో విద్యాశాఖ గాడి తప్పింది

**- కార్పొరేట్ విద్యాసంస్థల మాఫియాను ప్రభుత్వం కట్టడి చేయాలి**

**- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ఉపాధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడంతో విద్యాశాఖ గాడి తప్పిందని ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ విమర్శించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి, ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డితో కేటీఆర్ సుధీర్ఘ చర్చలు

**- పార్టీ మార్పు ఉహాగానాలు**



జగిత్యాల (ప్రశ్న న్యూస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాలలోని కాంగ్రెస్ సీనియర్ నేత తాటిపర్తి జీవన్‌రెడ్డి నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు సుదీర్ఘంగా సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, జిల్లా రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం.గత కొంతకాలంగా సొంత పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్న జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా పార్టీలో సీనియర్ నేతలకు జరుగుతున్న అన్యాయం, గౌరవాభావం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి, సీనియర్ నేతలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ భేటీతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జాతీయ స్థాయిలో ఉపాధ్యాయురాలు రాధికకు గుర్తింపు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని పీఎం జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కె. రాధిక జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్ నిర్వహించిన టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ) బోధనా సామగ్రి తయారీ పోటీల్లో ఆమె రూపొందించిన "పరమాణు నిర్మాణం" నమూనాకు ద్వితీయ స్థానం లభించింది.క్లిష్టమైన సైన్స్ అంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించడంలో ఆమె చూపిన సృజనాత్మకతకు ఈ అరుదైన గుర్తింపు దక్కింది. ఈ విజయంతో పాఠశాలకే కాకుండా జిల్లాకు గౌరవం చేకూరింది.ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజీ ఆధ్వర్యంలో రాధికను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "రాధిక సాధించిన విజయం విద్యార్థులకు, తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం. ఉపాధ్యాయులు సృజనాత్మకతతో బోధిస్తే విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది" అని అన్నారు.ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కృష్ణ, వి. బాలరాజు, పి. సత్యనారాయణ, ఏ. సరళ, టి. సరిత, టి. బాబు రాజు, జె. రవీందర్ రావు, ఎన్. స్వాతి, సిహెచ్. అరుంధతి, కె. సుచరిత, పి. వనిత, పి. సవిత, జి. వనిత, ఏ. సునీత తదితరులు పాల్గొని రాధికను అభినందించారు.

## మైనర్‌పై లైంగిక వేధింపులు - నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

**- జిల్లా ఎస్పీ : మహేష్ బి గితే**



వేములవాడ (ప్రశ్న న్యూస్) మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి సిరిసిల్ల పోక్సో కోర్టు కఠిన శిక్ష విధించింది. అంబేద్కర్ నగర్, వేములవాడకు చెందిన ఎదురుగట్ల అజయ్ (27)కు కోర్టు 10 సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.వివరాల్లోకి వెళితే, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అజయ్, గౌరవేణి నాగరాజు (జువెనైల్) కలిసి ఒక మైనర్ బాలికను కిడ్నాప్ చేసి లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి డీఎస్పీ వెంకటరమణ కేసును విచారించి, సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.విచారణ సమయంలో ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మహేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెలలు కలిసి మొత్తం 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాలు స్పష్టంగా నేరాన్ని రుజువు చేయడంతో ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ నిందితుడికి శిక్ష విధించారు.ఇక ఈ కేసులో ఏ1 గౌరవేణి నాగరాజు జువెనైల్ కావడంతో అతనిపై కేసు జువెనైల్ కోర్టులో విచారణలో ఉంది.ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డీఎస్పీ వెంకటరమణ, సీఐ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, ఎస్సై రవీంద్ర నాయుడు, కానిస్టేబుల్ మహేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెలలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

## ఏ బి ఎన్ వాళ్ళే కొత్త మతం

# ఏమైనా పెడుతున్నారా.?

**రాధాకృష్ణ పై పోలీసులకు ఫిర్యాదు**

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



శ్రీకాళహస్తి,(ప్రశ్న న్యూస్) కొత్త పలుకు కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఏ బీ ఎన్ రాధాకృష్ణా నాలుక దగ్గర పెట్టుకుని రాతలు రాయి పేపర్ ఛానల్ ఉన్నాయి కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోము. ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆంధ్రజ్యోతి ఏ బీ ఎన్ లో కొత్త పలుకు కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఏ బీ ఎన్ రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ దేశంలో, ఈ రాష్ట్రంలోఎక్కడా లేనిది ఈరోజు అన్యాయం ఏంటంటే ఈరోజు ఏ బీ ఎన్ రాధాకృష్ణ మా పెళ్ళాలని చెల్లెళ్లుగా పెళ్ళిళ్ళు చేస్తారు అంటే ఈరోజు రాజకీయ నాయకులే కాదు, రాష్ట్రంలో జగనన్న వెంట ఉన్న మహిళలు అందరినీ తప్పుగా మాట్లాడాడు ఈరోజు హిందువులు ఉన్నారు, క్రిస్టియన్లు ఉన్నారు, ముస్లింలు అందరూ ఉన్నారు, అందరూ ఒకటిగానే ఉన్నాం. ఈరోజు చెల్లెళు పెళ్లి చేసుకుంటున్నారని ఏబిఎన్ రాధాకృష్ణ కొత్త మతం ఏమైనా పెడుతున్నాడా ఏ బి ఎన్ వాళ్ళే కొత్త మతం ఏమైనా పెడుతున్నారా ఎక్కడైనా ఉందా ఈ సంప్రదాయం ఆంధ్రప్రదేశ్ అంతా అరాచకం అయిపోయింది ఇది మంచి పద్ధతి కాదు ఏబిఎన్ రాధాకృష్ణకి చెప్తా ఉన్నాను, ఇంకొక్కసారి మర్యాదగా మాట్లాడండి. ఒక లేడీ దగ్గర మా పెళ్ళాలంతా కూడా చెల్లెళ్లు అయితే ఏందిరా ఆ మాట ఏంది ఆ మాట ఇది సంప్రదాయం కాదు, ఇది మంచి పద్ధతి కాదు. కనీసం మహిళా లోకానికి ఈరోజు చెప్తా ఉన్నా ఎవరు తప్పు చేసినా శిక్ష మటుకు అనుభవించాల్సిందే నాలుక అదుపులో పెట్టుకోమని ఏబిఎన్ రాధాకృష్ణ కి మరొకసారి చెప్తున.మా వైఎస్సార్ పార్టీ మా జగన్ మోహన్ రెడ్డి నేర్పించిన సంప్రదాయం తప్పుగా మాట్లాడొద్దు అని చెప్పారు. అందుకే మేము తప్పుగా కూడా మాట్లాడటంలే. కనీసం సారీ కూడా చెప్పలా వెయిట్ చేస్తున్నాం, ఇంకా గర్వంగా రాస్తా ఉన్నారు ఏ బీ ఎన్ లో. కాబట్టి దీన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా లోకం అంతా కూడా ఖండిస్తుంది. దీనిపై ఇమ్మీడియట్‌గా పోలీస్ స్టేషన్‌లో మేము కేసి ఇచ్చాం, కనీసం సైన్ కూడా పెట్టలే, రిసీవ్డ్ కాపీ కూడా ఇవ్వలేదు. కాబట్టి చూడండి ప్రజలారా మన జగనన్న గవర్నమెంట్ ఉన్నప్పుడు తెలుగుదేశం వాళ్ళు ప్రతి పార్టీ వాళ్లు వచ్చేవారు.ఏ గవర్నమెంట్ ఉన్నప్పుడు అన్ని పార్టీలు లోపల కూర్చునేవాళ్ళు. ఇప్పుడు వైఎస్సార్ పార్టీ స్టేషన్‌కి రాకూడదు అర్జీలు ఇవ్వకూడదని కొత్త సంప్రదాయానికి తెర తీశారు.కాబట్టి దీని మీద ఇమ్మీడియట్‌గా ఎవరైతే ఉన్నారో పోలీస్ శాఖ ఎస్పీ కావచ్చు, డిఐజీ కావచ్చు మేము కంప్లైంట్ ఇచ్చాం దానిమీద యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,కొగిలి సుబ్రహ్మణ్యం, కిషోర్ రెడ్డి, పటాన్ ఫరీద్,మున్నా రాయల్,కంట ఉదయ్ కుమార్,శ్రీవారి సురేష్, కోళ్లూరు హరి నాయుడు,కంచి గురవయ్య, ముని కృష్ణారెడ్డి, రంగయ్య, సాగిరాభి, షర్మిల ఠాగూర్, మనీ నాయుడు, నాగార్జున,చింత రాజేంద్ర, షబ్బీరుల్లా, గఫూర్,జూమ్లేష,జిలాని, శంకర్, కొట్టే సర్వనా, మధు రెడ్డి,సురేంద్ర యాదవ్, బాలి శెట్టిశేఖర్, మెహబూబ్ భాష,అస్లాం, షరీఫ్,ఫిరోజ్,సాధిక్,కామి వెంకటేశ్వర్లు,అట్ల రమేష్,బావాజీ, యానాదయ్య, జయ కృష్ణారెడ్డి,జీవీకే రెడ్డి,నారాయణ,సాయి,ప్రసాద్ యాదవ్, పులిగుండ ఈశ్వరయ్య, మస్తానయ్య, గురునాథ్ రెడ్డి, శివకుమార్ రెడ్డి,శివ కుమార్, జానకిరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు

# వెంటనే ప్రారంభించాలి

**సిద్దిపేట** యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ రబీ సీజన్ 2025-26 వరి కొనుగోలు ఏర్పాట్లపై ఆర్డీవోలు,సివిల్ సప్లై, మెప్మా, డిఆర్డీఏ,తహసీల్దార్లు, డిసిఓ, డిఏఓ, డీఎం మార్కెటింగ్ తదితర అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు.జిల్లాలో ఈ రబీ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఏపిఎం, మహిళ సమాఖ్య ఓపిఓలు, మార్కెటింగ్, అగ్రికల్చర్ అధికారులతో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలోని 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తాలు తీసే యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్, వేయింగ్ మిషన్లు, కార్మికులు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు.మార్కెట్ గోదాముల్లో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలు కల్పించాలని, అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగించుకోవాలని డీఎం మార్కెటింగ్‌ను ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై, డీఎం సివిల్ సప్లై మరియు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డి సివిల్ సప్లై తనూజ, డీఎం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్ మదర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కరీంనగర్** ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ లో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ. గర్భిణీలు గర్భధారణ సమయంలో నిర్దిష్టంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వము గర్భిణీ స్త్రీల మరియు శిశువుల ఆరోగ్య రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మజ మాట్లాడుతూ. గర్భిణీలకు సురక్షిత మాతృత్వం, ప్రసూతి ముందు మరియు తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి,డి డబ్ల్యు ఓ. సరస్వతి,పిఓఎం హెచ్ న్ డాక్టర్ సన, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇన్చార్జ్ ఎంఈవో

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్య నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్చార్జ్ ఎంఈవో రవికుమార్ బుధవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఓ పని నిమిత్తం బాధితుడి నుంచి రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'బైకర్'..

## - వీక్‌డేస్‌లోనూ పెరుగుతున్న కలెక్షన్లు!



టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'బైకర్' బాక్సాఫీస్ వద్ద అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన ఐదు రోజుల్లోనే ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచే స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. సాధారణంగా ఏ సినిమా అయినా వీక్‌డేస్‌లో కలెక్షన్లు తగ్గుముఖం పడతాయి. కానీ 'బైకర్' విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. రోజు రోజుకూ ఈ సినిమా పుంజుకుంటూ ముందుకు దూసుకెళ్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల నుంచి వస్తున్న పాజిటివ్ మౌత్ టాక్ ఈ చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారింది. ఆన్‌లైన్ బుకింగ్స్ కూడా ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. సోమవారం రోజు బుక్‌మైషోలో సుమారు 15.6 వేల టిక్కెట్లు అమ్ముడవ్వగా, మంగళవారం ఈ సంఖ్య 17.2 వేలకు పెరగడం విశేషం. భారీ పోటీ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ స్పోర్ట్స్ డ్రామాపై చూపిస్తున్న ఆసక్తి సినిమా విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించింది. సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటించగా, సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. అలాగే అతుల్ కుల్కర్ణి కూడా తన నటనతో ఆకట్టుకున్నారు. ఇక సంగీత దర్శకుడు జిబ్రాన్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకు మరింత బలం చేకూర్చింది. ముఖ్యంగా రేసింగ్ సీక్వెన్స్‌లలో ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెడుతోందని సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. కొత్త కాన్సెప్ట్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎలిమెంట్స్ కలగలిపిన 'బైకర్' ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటూ బాక్సాఫీస్ వద్ద విజయపథంలో దూసుకుపోతోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా మరింత భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గ్రామీణ ప్రేమాయణం

తిరువీర్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఓ..సుకుమారి'. ఈ విలేజ్ డ్రామా ద్వారా భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. 'గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది. యాదగిరిగా తిరువీర్ పక్కా మాస్ పాత్రలో కనిపిస్తాడు. రొమాన్స్, యాక్షన్, కామెడీ ప్రధానంగా ఆకట్టుకుంటుంది. తిరువీర్ గత చిత్రాల మాదిరిగానే విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కించాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సి.హెచ్.కుషేందర్, సంగీతం: భరత్ మంచిరాజు, నిర్మాత: మహేశ్వర రెడ్డి మూలి, దర్శకత్వం: భరత్ దర్శన్.



### 'డెకాయిట్'తో

# కొంచెం రొమాన్స్..

## - మరి కొంచెం యాక్షన్: మృణాల్!

వెండితెరపై బంగారు తీగలా కనిపించే హీరోయిన్స్ ను చూస్తూ ప్రేక్షకులు కదలడం మరిచిపోతుంటారు .. ఒక్కోసారి కథను కూడా మరిచిపోతుంటారు. హీరోయిన్స్ గ్లామరస్ గా కనిపించాలనే ఆడియన్స్ కోరుకుంటారు. ఇక పాత్రను బట్టి వాళ్ల నటన కనెక్ట్ కావడం .. కాకపోవడం జరుగుతూ ఉంటుంది. అయితే హీరోయిన్స్ మాత్రం గ్లామరస్ గా కనిపించడం కంటే, కాస్త బరువైన .. లోతైన పాత్రలను చేయడానికే ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక డిఫరెంట్ రోల్ తనకి 'డెకాయిట్'లో లభించినందుకు మృణాల్ ఠాకూర్ చాలా మురిసిపోతోంది. అడివి శేష్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ సినిమాలో తన పాత్ర చాలా లోతైనదిగా కనిపిస్తుందని ఆమె ఇంటర్వ్యూలలో చెబుతూ వచ్చారు. ఒక పాపకు తల్లిగా తాను కనిపిస్తాననీ, బరువైన ఆ పాత్ర సహజత్వానికి చాలా దగ్గరగా ఉండటం వలన, వెంటనే ఆ పాత్రలో లీనమైపోయేదానినని అన్నారు. ఇక ఈ సినిమాలో రొమాన్స్ తో పాటు యాక్షన్ దృశ్యాలలోను తాను నటించానని చెప్పారు. ఈ రెండింటిలో రొమాన్స్ సీన్స్ లో చేయడమే తనకి కష్టంగా తోచిందని అన్నారు. మృణాల్ ఠాకూర్ లో మంచి నటి ఉందనే విషయాన్ని 'సీతారామం' నిరూపించింది. ఆ సినిమా ఆమెకి సక్సెస్ తో పాటు, మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆమె చేసిన సినిమాలేవీ మళ్లీ ఆ స్థాయిలో మాట్లాడుకునేలా చేయలేకపోయాయి. 'ది ఫ్యామిలీ స్టార్' ఆమె అభిమానులను బాగా నిరాశపరిచింది. ఆ తరువాత ఆమె నుంచి వస్తున్న ఈ సినిమా, భారీ హిట్

# జూన్‌లో రానున్న లెనిన్

తాజా చిత్రం 'లెనిన్' విషయంలో హీరో అక్కినేని అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. రాయలసీయ గ్రామీణ నేపథ్యంలో బలమైన సామాజికాంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. మురళీకిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. బుధవారం అక్కినేని అఖిల్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో అఖిల్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా కనిపిస్తాడని, ఆయన మేకోవర్ సర్‌ప్రైజ్ చేస్తుందని, కెరీర్‌కు మలుపునిచ్చే చిత్రమవుతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ స్వరకర్త.



### వదినపై రూ.2 కోట్ల పరువునష్టం

# దావా వేసిన నటి హన్సిక



ప్రముఖ సినీ నటి హన్సిక మోత్వాని, తన వదిన, టీవీ నటి ముస్కాన్ నాన్సీ జేమ్స్‌పై రూ.2 కోట్ల పరువునష్టం దావా వేశారు. తనపై, తన సోదరుడు ప్రశాంత్ మోత్వానిపై ముస్కాన్ గృహ హింస ఆరోపణలు చేయడంతో తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆరోపిస్తూ హన్సిక ముంబై సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆమె తరపున న్యాయవాది అద్నాన్ షేక్ పిటిషన్ దాఖలు చేశారు.పిటిషన్ ప్రకారం తన సోదరుడు ప్రశాంత్‌తో వివాహ సమయంలో ముస్కాన్ రూ.27 లక్షలు అప్పుగా తీసుకున్నారని, దాన్ని తిరిగి చెల్లించకుండా తప్పించుకోవడానికే సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హన్సిక పేర్కొన్నారు. తన సోదరుడి వైవాహిక జీవితంతో తనకు పరిమిత ప్రమేయం మాత్రమే ఉందని, వారు నివసించే ఇంట్లో తాను లేనని స్పష్టం చేశారు.గతంలో ముస్కాన్.. తన భర్త ప్రశాంత్‌తో పాటు హన్సికపై కూడా వేధింపులు, గృహ హింస ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహ సమయం లో ఖరీదైన బహుమతులు డిమాండ్ చేశారని, వారి వేధింపుల వల్లే తనకు బెల్స్ పాల్సీ (ముఖ పక్షవాతం) వచ్చిందని ఆమె ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలను హన్సిక పూర్తిగా ఖండించారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఆమె గతంలో బాంబే హైకోర్టును ఆశ్రయిం చారు.తాజా పరువునష్టం దావాలో భాగంగా ముస్కాన్ తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఆమెను నిలువరించాలని కోర్టును హన్సిక కోరారు. సివిల్ దావాతో పాటు, భారతీయ న్యాయ సంహిత కింద అంధేరిలోని మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ పరువునష్టం కేసు కూడా దాఖలు చేశారు.

ప్రశాంత్, ముస్కాన్ 2020లో వివాహం చేసుకోగా, 2022 నుంచి విడిగా ఉంటున్నారు. దిండోషి సెషన్స్ కోర్టులో ఈ పరువునష్టం దావా త్వరలో విచారణకు రానుంది.

# రాయినిగూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**- కనీస మద్దత్తు దరప్రకారం కొనుగోలు చేయండి**

**- రైతు సంఘం ఆధ్వర్యంలోలి మొక్కజొన్నరైతుల నిరసన**

**రైతు సంఘం ఏజెన్సీ నాయకులు లిగుండెబోయిన రవి గౌడ్**



ములుగు(ప్రశ్న న్యూస్) ములుగు మండలం లోని రాయినిగూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజున రాయినిగూడెం గ్రామంలోమొక్క జొన్న చేను వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రైతు సంఘం నాయకులు గుండెబోయిన రవి గౌడ్ హాజరై మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలుగానే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కూడా ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయాలని ఆయనప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాయినిగూడెం కేంద్రంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధర ప్రకారం కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. రైతులు ఎంతో కష్టపడి ఆరు కాలం కష్టపడి పంట పండిస్తే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో మధ్య దళారీలు అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని ఆయన అన్నారు.మొక్క జొన్న కొనుగోలు పక్రియ ను ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన కూడ అక్కడక్కడే అన్నట్లు గా ఉందని రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్పందించి రాయిని గూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఆరు గ్రామపంచాయతీ ల రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్కి మార్కెట్ కమిటీ చైర్మన్ కి రైతు సంఘం ఏజెన్సీ కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుండెమీద వెంకటేశ్వర్లు రైతులు పడాల నందయ్య మొడెం జగపతి గౌడ్ దబగట్ల రామస్వామి అక్కల మాధవులు గడ్డం జీవయ్య దబ్బా గట్ల లక్ష్మయ్య.అగ్గి .పంతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణ కోసం వంద పడకల ఆసుపత్రి పర్యవేక్షణ కరువైంది..

**- నాణ్యత లోపముతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తే అధోగతిపాలే.**

**- నాణ్యత లోపంతో నిర్మించే దవాఖానను పట్టించుకునే వారే కరువైనారు...**

**- ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు పెద్దలు - అధికారులకు ఏమైనా ముడుపులు? ముట్టినాయా?**



మంథని (ప్రశ్నల న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంద పడకల ఆసుపత్రి వైద్య నారాయణ హరి హరి! అనే విధంగా పేద ప్రజలకు ఉపయోగపడే వంద పడకల ఆసుపత్రి వైద్యం అందించడానికి ప్రభుత్వం నుండి నిధులు తెప్పించి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తే దానిని నాణ్యత లోపంతో కమిషన్లకు అధికారులకు ప్రజా నాయకులుకు ముడుపులు చెల్లించి నాణ్యత లోపంతోని దవాఖానను నిర్మిస్తున్నారు దీని గురించి ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు ఈ హాస్పటల్ నిర్మించే నిర్వాహకులు ఎవరైతే నాకేంది అనే విధంగా వ్యవహరిస్తూ హాస్పటల్ నిర్మాణం నాణ్యత లోపంతో కొనసాగుతుంది. మంథని నియోజకవర్గము అన్ని విధాల వెనకబడిందని కోట్ల రూపాయలు వెచ్చించి హాస్పటల్ నిర్మాణం కోసం శ్రీధర్ బాబు సాంక్షన్ చేయిస్తే దానిని బూడిదలో పోసిన పన్నీరు లాగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హాస్పిటల్ నిర్మిస్తున్నారు.

దీని వెనకాల ఎవరున్నా విడిచి పెట్టేది లేదని ప్రజలు కోరుతున్నారు.హాస్పటల్ కు కేటాయించిన నిధులను దుర్వినియోగం చేస్తూ ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ హాస్పటల్ నిర్మాణ లోపం ప్రజలకు కొట్టొచ్చినట్టుగా కనబడుతున్నది అయినా దీని పర్యవేక్షణ కరువైంది డైరెక్టర్ ఆఫ్ మెడికల్. వైద్య విధాన పరిషత్ కమిషనరేట్ వీరందరూ ఏం చేస్తున్నారు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యవేక్షణలో జరుగుతుందా లేదా ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు తెలిసి జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? ప్రజలు గమనించాలని ఎక్కడికి అక్కడ ప్రజలందరూ స్పందించడానికి ప్రజలు సిద్ధస్తులవుతున్నారు మంథని నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి శ్రీధర్ బాబు కృషితో సాంక్షన్ చేయిస్తే దానిని అడ్డుపెట్టుకొని కొందరు మామ్యాముల కోసం తయారయ్యారు ఇకనుండి అయినా దీనిపై పర్యవేక్షణ చేసి నాణ్యత లోపం లేకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా భావితరాలకు ఆరోగ్య భవిష్యత్తును అందించే విధంగా హాస్పటల్ తర తరాలుగా ఉపయోగపడే విధంగా శాశ్వత నిర్మాణం చేపట్టాలని ప్రజలు చర్చించుకుంటున్నారు దీని వెనకాల ఎవరున్నా శ్రీధర్ బాబు దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇకనుండి అయినా దీనిపైన పై అధికారులు స్పందించి ఈ హాస్పిటల్కు నీళ్లు సరిగా కొట్టడం లేదు అని సిమెంటు సరిగా కలపడం లేదు మరి ఇటువంటి ఆస్పటల్ ప్రజలకు ఉపయోగపడే విధానాన్ని సక్రమంగా నిర్మిస్తే భావితరాలకు ఉపయోగపడే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని రాజకీయ విశ్లేషకులు మేధావులు పలువురు కోరుతున్నారు.

# గజ్వేల్‌లో మైనార్టీ నేతల సమావేశం

**-బీఆర్ఎస్ పార్టీ పై మైనార్టీ నేతల విమర్శలు**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన మైనార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ మతిన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని, మైనార్టీ చెక్కులు, కుట్టు మిషన్లు వచ్చినప్పటికీ వాటిని కొంతమంది మాత్రమే పొందారని ఆరోపించారు.ముస్లింలకు 12% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదని, ఈ విషయంలో ప్రతాప్ రెడ్డి స్పందించలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతాప్ రెడ్డి, 2018లో టిఆర్ఎస్కు మద్దతు ఇచ్చి పదవులు పొందారని అన్నారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టినందుకు విమర్శలు చేయడం, పోలీస్ కేసులు నమోదు చేయడం తగదని, కేసుల్లో సంబంధం లేని వారిని కూడా ఇరికిస్తున్నారని ఆరోపించారు. అలాగే తమ నాయకుడు నరసన్నపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలను మానుకోవాలని, ప్రజల్లో శాంతి భద్రతలను కాపాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ మతిన్ మాజీ కౌన్సిలర్ సమీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వహీద్, మహమ్మద్ జలాల్, మహమ్మద్ జహీర్, సమీర్ ఇర్షాద్, అత ఉల్లా బేగ్, మొహమ్మద్ జుబేర్, భారీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంథని ( ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు కేక్కర్ల సందీప్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎన్ఎస్ యు ఐ జంజర్ల శైలేందర్, నాయకులు శీలం ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈరోజు కేక్ కట్ చేసి నాయకులందరికీ శు భాకాంక్షలు తెలిపారు సందర్బంగా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ. ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థి హక్కుల పోరాటం, అభ్యుదయం సమానత్వం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థి శక్తి, దేశ భవిష్యత్తుగా నిలుస్తూ అన్యాయాన్ని ప్రశ్నించే యువశక్తికి ఇది ఒక ముఖ్యమైన రోజు.విద్యార్థి హక్కుల సాధన కోసం. నిరంతరం పోరాడే సైనికులకు చదువు, ఐక్యత, పోరాటం - ఇదే మన లక్ష్యం, ఇదే ఎన్.ఎస్.యు.ఐ విధానం అభ్యుదయ దిశగా నడుద్దాంభారతదేశ విద్యార్థి హృదయ స్పందన ఎన్.ఎస్.యు.ఐ ప్రజాస్వామ్య పరిరక్షణలో విద్యార్థి పాత్ర కీలకం, దానికి నిదర్శనం ఎన్.ఎస్.యు.ఐ పోరాటం అని నాయకులు తెలియజేశారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ పూర్వ ఎన్ ఎస్ సి ఐ మండల అధ్యక్షులు, ప్రస్తుత ఆర్టిఏ నెంబర్ మంథని సురేష్ కి శాలవతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్రామ సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కొయ్యల మొండి, అనిల్ రెడ్డి, గోటికారి కిషన్ జి ప్రభాకర్ రెడ్డి సైంధర్ రెడ్డి నూకల కమల్ మంథని రాకేష్ మంథని సత్యం మంథని శ్రీనివాసు నూకల బానయ్య రామ్ రాజశేఖర్ దొన గొర్ల శీను తదితరులు అనుబంధ సంఘాల నాయకులు,అన్ని విభాగాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనగోన్నారు

# అన్నపూర్ణ సేవా స్ఫూర్తి

**- గత 651వ రోజులుగా అన్నదాన సేవలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యం కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం 651వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు.ఎర్ర అభిషేక్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు అందించిన సహాయం, అలాగే చొప్పరి లావణ్య -తిరుపతి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యుల సహకారం ఈ కార్యక్రమానికి తోడ్పడింది. అదేవిధంగా శాశ్వత దాతలు నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు (భాను ఏజెన్సీస్), సంవత్సర దాతలు తోట లక్ష్మి, కూరగాయల మధు-మమత దంపతుల సహకారంతో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలోని అన్నార్థులు, యాచకులకు, పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న అవసరమైన వారికి భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు తోట లహరి మాట్లాడుతూ, ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సహాయం చేయాలనుకునే వారు ట్రస్ట్ మొబైల్ నంబర్ 8919376459 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో రోడ్డు ప్రమాదం - యువకుడు మృతి

**- కేసు నమోదు -దర్యాప్తు ప్రారంభం**

**- చందుర్తి ఎస్సై : జె. రమేష్**



వేములవాడ /చందుర్తి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ సమీపంలో గురువారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వట్టిమల్ల గ్రామానికి చెందిన నల్ల సాయికిరణ్ (23) తన బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కనున్న బోర్డును ఢీకొన్నాడు.ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న స్థానికులు మృతదేహాన్ని వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ తెలిపారు.

# మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**ఆసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలి.**

**సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరి.**

**మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తనిఖీ చేశారు. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరుపై ఎస్‌హెచ్‌ఓ మహేష్ నుండి వివరాలు తెలుసుకొని, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజూ సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్పి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని హితవు పలికారు. అప్పగించిన విధులను సమయానికి పూర్తి చేయాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సామాజిక విఘాతం కలిగించే అంశాలపై ముందస్తు సమాచారం సేకరించేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై లు మల్లికార్జున్, విఠల్ సిబ్బంది ఉన్నారు.

# వాటర్ ట్యాంక్ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తాసిల్దార్ కు మెమోరం సమర్పించిన**

**సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం. రాంపూర్ ఇంద్రనగర్ కాలనీ సమీపంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. పక్కనే ఉన్న ఓ 373 సర్వేనెంబర్ ఓ కబ్జాదారుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును చుట్టూ ఉన్న భూమిని కబ్జా చేశారు దీనిపై పలుమార్లు రైతుకు తెలిపిన పట్టించుకోకపోవడంతో గురువారం సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ ఉపసర్పంచ్ శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి తాసిల్దార్. శ్రీనివాస్ చారికి మెమొరాండం సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు ఇబ్బందులు ఉండడం వల్ల ఆ ట్యాంకులోకి నీళ్లు సరఫరా చేసి ప్రజల దాహార్తి తీరుస్తానని సర్పంచ్ తెలిపారు కబ్జాదారునికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి. కృష్ణ ప్రశాంత్ గురు ప్రసాద్ శ్రీనివాస్ నాగరాజు కృష్ణ తో పాటు ఉన్నారు.

# కవాడిగూడ సర్కిల్లో భారీ అక్రమ నిర్మాణాలు

- నిర్మాణాలే అధికారుల అవినీతికి మరో నిదర్శనం
- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ దందా.?
- రాజకీయ నాయకుల పేరు చెప్పి భారీగా అక్రమ నిర్మాణాలు
- చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్ వసూల్ దందా అందుకే చర్యలు లేవన్న ఆరోపణలు






**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. భారీగా లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలపై చర్యలకు నసే మీరా అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రభుత్వమిచ్చే జీతాల కంటే అక్రమ నిర్మాణదారులు ఇచ్చే లంచాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కవాడిగూడ సర్కిల్ పరిధిలో మరో భారీ అక్రమ నిర్మాణం వెలుగులోకి వచ్చింది. రాణిగంజ్ లో 5-1-450/1 రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భారీ భవన నిర్మాణం చేపట్టడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల కనుసైగలతోనే ఈ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మాయ ఏమిటి.?

కావాడగూడ సర్కిల్ పరిధిలో మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణం జరుగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్క నోటీసు కూడా ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా చిన్న చిన్న తప్పిదాలకే నోటీసులు జారీ చేసే అధికారులు, ఇంత పెద్ద నిర్మాణాన్ని పట్టించుకోకపోవడం వెనుక 'లంచాల మాయ' ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలకు ఇస్తున్న ప్రాధాన్యత చట్టాలకు ఇవ్వడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ఉన్నత అధికారులు కూడా మన వహించడం వెనక వాళ్ల హస్తం ఉందన్న విమర్శలు ఉన్నాయి.

### అక్రమాలకు అడ్డుకట్ట ఎక్కడ.?

భారీగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఈ తరహా అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అనుమతులు ఒకటే, నిర్మాణం మరొకటి అనే విధంగా జరుగుతున్న ఈ దందాపై కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అసలు మున్సిపల్ శాఖ అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? లేక లంచాలు తీసుకొని ఉన్నారంటూ ప్రశ్నిస్తున్నారు.

### నోటీసులు ఇవ్వరు.. కూల్చివేతలు చేయరు

టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలతో అంతా సర్దుబాటే అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. స్థానికులు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు ఎందుకు స్పందించడం లేదు.?అక్రమ నిర్మాణాల వల్ల రోడ్లు సన్నగిల్లడం, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. స్థానికులు ఫిర్యాదులు చేసినా కవాడిగూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులలో ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "పెద్ద మొత్తంలో లంచాలు తీసుకుంటేనే ఇలాంటి నిర్మాణాలు నిలబడతాయి" అంటూ వారు ఆరోపిస్తున్నారు.

### జిహెచ్ఎంసి పాలనలో తీవ్ర వైఫల్యం

హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో జిహెచ్ఎంసి పూర్తిగా విఫలమైందనే విమర్శలు ముందు నుండే ఉన్నాయి. ముఖ్యంగా సికింద్రాబాద్ జోన్ పరిధిలో కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్పేట, బోయిన్పల్లి, తార్నాక, మెట్టుగూడ సర్కిల్లో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా చర్యలు లేకపోవడం ఉన్నత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### జిహెచ్ఎంసి కమిషనర్పై విమర్శల వెల్లువ

అక్రమ నిర్మాణాల వ్యవహారంపై కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పాత్రపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "కఠిన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి దందాలు మరింత పెరుగుతాయి, మరి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఉందడి ఏం విధులు నిర్వహిస్తున్నట్లు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై వెంటనే దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సహకరించిన చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ల ను సస్పెండ్ చేయాలని కోరుతున్నారు. ఉన్నత అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా.? లేక అక్రమాలకు మరింత ప్రోత్సాహం ఇస్తారా.? అన్నది వేచిచూడాలి.

# కవాడిగూడలో కూల్చివేతల డ్రామా

- కూల్చిన ఫోటోలు ఎందుకు దాచేస్తున్నారు.?
- టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆరోపణల వెల్లువ
- అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారా.?





ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) కవాడిగూడ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు నిర్వహిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, వాటికి సంబంధించిన ఫోటోలను మీడియాకు ఇవ్వకపోవడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. నిజంగా కూల్చివేతలు జరిగితే వాటి ఫోటోలు ఎందుకు బయటకు రావడం లేదు.?
అనే ప్రశ్నను స్థానికులు తీవ్రంగా లేవనెత్తుతున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం కవాడిగూడ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని అనుమానం వ్యక్తమవుతోంది. కూల్చివేతలు పేరుతో నాటకం ఆడుతూ వాస్తవానికి చాలా నిర్మాణాలను కాపాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్లు తీసుకొని అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా సహకరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని నెలలుగా కవాడిగూడ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, పత్రికలో కథనాలు వస్తున్న, ఫిర్యాదులు అందిన వాటిని కూల్చివేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. కొన్ని చోట్ల కేవలం నామమాత్రంగా గోడలు కూల్చి, మిగతా నిర్మాణాలను అలాగే వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తూతూ మంత్రంగా కూల్చే విధానం వెనుక కవాడిగూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అసలు ఉద్దేశ్యం ఏమిటి అనే సందేహాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా డిప్యూటీ కమిషనర్ పుష్పలత, టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి కిష్టయ్య వ్యవహారంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాల సమస్య తీవ్రతను పట్టించుకోకుండా మౌనంగా ఉండడం వెనుక కారణాలేమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డిప్యూటీ, జోనల్ కమిషనర్ల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముషీరాబాద్ స్టీల్ బ్రిడ్జ్ పిల్లర్ నెంబర్ 22 వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణానికి అక్రమ సెల్లార్ స్టిల్ట్ లో షాప్స్ నిర్మాణం పై ఎందుకు చర్యలు తీసుకోలేదని దానితోపాటు ఈ అక్రమ నిర్మాణదారుడు మున్సిపల్ చట్టాలకు వ్యతిరేకంగా సీజ్ తొలగించి నిర్మాణం చేశారు కాబట్టి అతనిపై టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలి కానీ అలా చేయకపోవడం వెనుక భారీగా తీసుకున్న లంచాలే కారణం అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కవాడిగూడ సర్కిల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని, కూల్చివేతలకు సంబంధించిన పూర్తి వివరాలను, ఫోటోలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కవాడిగూడ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ పుష్పలత, జోనల్ కమిషనర్ మంగతాయారు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.




## బెంగాల్లో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుంది

- బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు బయటపెడతాం



కోల్కతా (ప్రశ్న న్యూస్) బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ అద్భుత విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. హల్దియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల క్రితం నందిగ్రామ్లో మమతా బెనర్జీ ఓడిపోయారని గుర్తు చేశారు. ఈసారి రాష్ట్రమంతా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఇప్పుడు భవానీపూర్లో (మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు) కూడా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఈ ఎన్నికలు బెంగాల్ అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్నారు. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోందని విమర్శించారు. ప్రైవేటు రంగాల్లో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని మోదీ పేర్కొన్నారు. బెంగాల్ యువతను తృణమూల్ కాంగ్రెస్ ఎంతో మోసం చేసిందని, ఆ పాపాలు ఊరికే పోవని హెచ్చరించారు. బెంగాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాగానే కేంద్ర పథకాలు ఇక్కడ అమల్లోకి వస్తాయని హామీ ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్యాయాలు, కుంభకోణాలపై విచారణ జరిపి, కారకులైన వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. శరణార్థులకు ఆశ్రయమిస్తామని, కానీ చొరబాటుదారులను తరిమికొడతామని స్పష్టం చేశారు.

## 'మావిగన్' అన్నాడు.. ఇంకా నయం 'వాటికన్' అనలేదు

- జగన్ పై చంద్రబాబు సెటైర్



అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సెటైర్ వేశారు. ఏపీ రాజధానిగా జగన్ 'మావిగన్' (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్ను ప్రతిపాదించడంపై ఎద్దేవా చేసిన చంద్రబాబు, "రాజధానిగా వాటికన్ను సూచించనందుకు సంతోషం" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్కు అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. గురువారం బాపట్ల జిల్లా వేమూరులో జరిగిన ఓ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలే కాకుండా మొత్తం 49 పార్టీలు మద్దతిచ్చాయని, కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించిందని గుర్తుచేశారు. "గతంలో ఒక నాయకుడిని సైకో అనేవాళ్లం, ఇప్పుడు ఆ పార్టీ మొత్తమే సైకోగా మారింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో అమరావతి మహిళలను, అసెంబ్లీలో తన భార్యను అవమానించిన వైసీపీ ఇప్పుడు మహిళల గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు విమర్శించారు. "ఒక సైకో ప్రవర్తనతో రౌడీ బ్యాచ్ పైశాచిక వాదనలు చేస్తోంది. మహిళలను వేధించారు. పత్రికపై దాడి చేశారు. వీటికి ఆ సైకో పార్టీ ఎలాంటి వివరణ ఇచ్చుకోలేని స్థితిలో ఉంది" అని అన్నారు. అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని, రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం కలిపిన ప్రాంతమే సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అనే విషయం తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "విధ్వంసం చేసే వ్యక్తులు స్వేచ్ఛగా తిరిగితే రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? అలాంటి వారిని అరెస్టు చేయడానికి నాకు నిమిషం పట్టదు, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైందని, విధ్వంసకర శక్తులను ఐక్యంగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## అమెరికా-ఇరాన్ ఒప్పందంపై గందరగోళం

- పాక్ మధ్యవర్తిత్వంపై నీలినీడలు!



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామంగా భావించిన అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై తీవ్ర గందరగోళం నెలకొంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ చేసిన మధ్యవర్తిత్వంతో రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో లెబనాన్ను చేర్చడంపై పాకిస్థాన్, అమెరికా పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడంతో చర్చలకు ముందే దౌత్యపరమైన వివాదం రాజుకుంది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, "ఇరాన్, అమెరికా సహా వాటి మిత్రదేశాల మధ్య లెబనాన్తో సహా అన్నిచోట్లా తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది" అని ప్రకటించారు. శనివారం నుంచి ఇస్లామాబాద్లో ఇరు దేశాల ప్రతినిధులు చర్చలు జరుపుతారని ఆయన తెలిపారు. అయితే, షెహబాజ్ షరీఫ్ ప్రకటన చేసిన కొద్దిసేపటికే అమెరికా, ఇజ్రాయెల్ వర్గాలు దీనిని ఖండించాయి. ఈ ఒప్పందం కేవలం ఇరాన్కు మాత్రమే పరిమితమని, ఇందులో లెబనాన్ ప్రస్తావనే లేదని స్పష్టం చేశాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ, "కాల్పుల విరమణలో లెబనాన్ కూడా ఉందని ఇరాన్ భావించి ఉండవచ్చు, కానీ అది వాస్తవం కాదు. మేం అలాంటి హామీ ఎప్పుడూ ఇవ్వలేదు" అని తేల్చిచెప్పారు. ఈ విరుద్ధ ప్రకటనలతో పాకిస్థాన్ మధ్యవర్తిత్వ పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాకిస్థాన్ ఇరు దేశాలకు వేర్వేరు హామీలు ఇచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్ సుప్రీం లీడర్ హత్య తర్వాత ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కాల్పుల విరమణకు పాక్ చొరవ తీసుకుంది. ఇరాన్ విదేశాంగ మంత్రి పాక్ ప్రయత్నాలను అభినందించినప్పటికీ, తమ మిత్రపక్షాలపై దాడులు కొనసాగితే ఒప్పందం నుంచి వైదొలగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ గందరగోళం నడుమ, ఏప్రిల్ 10న ఇస్లామాబాద్లోని సెరెనా హోటల్లో అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరగనున్నాయి. చర్చలకు ముందే వాతావరణం దెబ్బతినడంతో ఈ సమావేశాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పాకిస్థాన్ ప్రభుత్వం మాత్రం ఇస్లామాబాద్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588